RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 139 | శనివారం, 07 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

### దేశంలోని సమస్యల పరిష్కారానికి భారత రాజ్యాంగం ఒక్కటే దిక్కు : ఉప ముఖ్యమంత్రి



హైదరాబాద్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం అనగారిన వర్గాల కోసమే మాత్రం కాదు.. సకల వర్గాల అభ్యున్నతికి ఆయన శ్రమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన జెఎన్టీయూ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి సభలో ప్రసంగించారు.

ఆయన కేవలం దళితులు ,గిరిజనలు, అణగారిన వర్గాల కోసమే పని చేశారని చిత్రించడానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు అది సరైనది కాదు అన్నారు. ఆయన కృషి ద్వారానే అందరికీ సమానంగా ఓటు హక్కు లభించింది అన్నారు. ఓటు హక్కు లేకపోతే ఏ .



### సివిల్ సర్వీస్ అభ్యర్థుల నిరసన..

## పోలీసులు లాఠీచార్జ్

- ఈ పరీక్షలో మార్పులు చేయవద్దు
- పాతపద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్
- 70వ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను నార్మలైజ్ చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆందోళన
- గతంలో మాదిరిగానే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్

# సర్కార్‌కు ఊరట

- గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదన్న సుప్రీంకోర్టు
- గ్రూప్-1 రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- పిటిషనర్లు క్వాలిఫై కానందున మెయిన్స్ వాయిదా అవసరం లేదన్న కోర్టు
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం



ఢిల్లీ

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను పక్కన పెట్టి 2024లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం చట్ట విరుద్ధమంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో కొంతమంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. 2024 గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షల్లో కూడా 14 తప్పులున్నాయని, మెయిన్స్ ను వాయిదా వేయాలని కూడా అభ్యర్థులు కోరారు. హైకోర్టులో ప్రిలిమ్స్ రాసిన



### భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్.. దాడి కోసమేనా..

- బంగ్లాదేశ్‌లో అశాంతి నేపథ్యంలో భారత సాయుధ దళాలు ఇప్పటికే అప్రమత్తం
- బంగ్లాదేశ్ ఆర్మీ మోహరింపుతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత
- బంగ్లాదేశ్ ఆర్మీ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బైరక్టార్ టీబీ-2 కిల్లర్ డ్రోన్‌ను మోహరించడమే

# విగ్రహంపై వివాదం

- అప్పుడు.. ఇప్పుడు అసలు తేడాలివే..
- ప్రస్తుతం ఉన్న విగ్రహం రూపాన్ని మారుస్తూ.. కొత్త విగ్రహాన్ని ఈనెల9వ తేదీన ఆవిష్కరించేందుకు సిద్దమైన సర్కార్
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని దొరసానిలా రూపొందించారని కాంగ్రెస్ విమర్శ
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది
- దీనిలో భాగంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలనే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపణ





హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయ వివాదం నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న విగ్రహం రూపాన్ని మారుస్తూ.. కొత్త విగ్రహాన్ని ఈనెల9వ తేదీన ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కొద్దిరోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దొరసానిలా రూపొందించారని కాంగ్రెస్ విమర్శిస్తుంటే.. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని, దీనిలో భాగంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలనే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఓ సాధారణ మహిళలా తెలంగాణ తల్లిని రూపొందిస్తున్నామని కాంగ్రెస్ చెబుతుండగా.. తెలంగాణ తల్లి రూపం ధనిక మహిళగా



### రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

## కేసీఆర్ సమావేశం

**ఈ నెల 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం**

**ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్**

**సమావేశం ఉంటుందని వెల్లడించిన కేటీఆర్**

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది.

# స్వగ్రామం చేరుకున్న మావోయిస్టు ఏగొలపు మల్లయ్య మృతదేహం

**నేడు అంత్యక్రియలు**



పెద్దపల్లి, తెలంగాణ సేన న్యూస్ : ములుగు జిల్లా ఏటూరునాగారం చెల్పక కొలకమ్మ వాగు వద్ద ఆపరేషన్ కగార్ లో భాగంగా జరిగిన ఎన్ కౌంటర్ లో అమరుడైన ఏగొలపు మల్లయ్య ఏ మధు, కమలాకర్ మృత దేహం స్వగ్రామం రాణాపూర్ కు శుక్రవారం సాయంత్రం చేరుకుంది. ఈ సందర్భంగా అమరుడు మల్లన్న సహచరి మీనా కుటుంబ సభ్యులు అన్నలు రాజయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్ చెల్లెలు ఇతర బందు మిత్రులు పెద్ద సంఖ్యలో రాణాపూర్ గ్రామ ప్రజలు అమరుల బందు మిత్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి శాంతక్క, శోభ, భారతక్క పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి - మాధన కుమారస్వామి డాక్టర్ కోటి, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజన్న సామాజిక ఉద్యమ కారుడు ఎరుకల రాజన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, గాండ్ల మల్లేశం దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిల్ల బాపు పెండ్లి మల్లన్న, దుర్సెటి సాయిలు పాల్గొని మల్లన్న కు జోహార్లు,నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కామ్రేడ్ మల్లన్న అంతిమ యాత్రలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థి, మహిళా, యువజన శ్రామిక వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.



## కేసీఆర్ హయాంలో విద్యా వ్యవస్థ సర్వనాశనం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజం
- కాంగ్రెస్ హయాంలోనే విద్యావ్యవస్థ పటిష్టమైంది
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇంటిగ్రేటెడ్ పాఠాశాలలతో అన్నికూలల అభివృద్ధికి పునాదులు పడుతున్నాయి

సూర్యాపేట

కాంగ్రెస్ హయాంలోనే విద్యావ్యవస్థ పటిష్టమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇవాళ (శుక్రవారం) చిలుకూరు మండలం సీతారామపురంలో రూ.300 కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శంకుస్థాపన చేశారు. అలాగే దామరచర్ల మండలం వీర్లపాలెం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా .

## సంపాదకీయం

### అగ్నిప్రమాదాలు– మానవ తప్పిదాలు!

ఢిల్లిలో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి ఏడుగురు నవజాత శిశువులు మరణించారు.మరో 12 మందిని అగ్ని మాపక దళం వారు రక్షించారు. వేసవి కారణంగా ఏసీ లు, ఇతర కరంట్ సంబంధిత సౌకర్యాల వల్ల విద్యుత్ వాడకం ఎక్కువై షార్టు సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతు న్నారు. ఒక్క ఢిల్లిలోనే కాక, దేశంలోని ప్రధాన నగరా లన్నింటిలోనూ ఇదే పరిస్థితి. దేశ వ్యాప్తంగా 37 నగరా ల్లో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు మించి ఉందనీ,కొన్ని చోట్ల 50 డిగ్రీలకు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. గృహాల్లో కరంట్ వాడకం పెరగడాన్ని అదేదో తప్ప యినట్టు పరి గణిస్తూ ఉంటారు. ఉక్కపోత కారణంగా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వేసుకోనిదే జీవించడం కష్ట మని ప్రజలు వాపోతున్నారు. అయితే, ఆస్పత్రులు,పెద్ద పారిశ్రామిక సంస్థల్లో జనరేటర్లు ఉన్నా, లోడ్ షెడ్డింగ్ తప్పడం లేదంటు న్నారు. దాదాపుగా ఇదే రోజున గుజ రాత్ రాజ్‌కోట్ జిల్లాలో గేమింగ్ జోన్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలతో సహా 27 మంది మరణించారు. షార్టు సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇది పూర్తిగా మానవ తప్పిదమేననీ, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఉండి ఉంటే ఈ ప్రమాదం సంభవించి ఉండేది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. రాజ్‌కోట్ ప్రమాదం లో అధికారుల తీరుపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించే భవన ప్రారంభానికి హాజరై నట్టు ఆధారాలు ఉన్నా యనీ, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు లేకుండా గేమింగ్ కార్యక్ర మానికి అనుమతి ఎలా ఇచ్చా రని అధికారులను హైకోర్టు తీ వ్రంగా మందలించింది. ఈ రెండు ప్రమా దాల్లో మా నవ తప్పిదం స్పష్టంగా క నిపిస్తోంది. చాలావరకు మానవ తప్పి దాల వల్లనే అగ్ని ప్రమాదాలు సంభ విస్తుంటాయన్నది జగద్విదితం. ఆస్పత్రుల్లో ప్రమా ణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి ఆస్పత్రిలో అగ్ని మాపక యంత్రాలు ఉండాలి. ఆస్పత్రులే కాదు, పెద్ద ఫ్యాక్టరీలు, కర్మా గారాల్లో అగ్నిమాపక యూనిట్లు ఉండాలి, వాటికి లైసెన్స్‌లు జారీ చేసేటప్పుడు ఇవన్నీ తనిఖీ చేసి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి. కోల్‌కతాలో ఆ మధ్య ఇదే మాది రిగా షార్టు సర్క్యూట్ వల్ల ఘోరమైన ప్రమాదం సంభ వించింది. అగ్ని ప్రమాదాల్లో అధిక భాగం మాన వ తప్పిదాలేనని స్పష్టంగా తేలుతోంది. ముని సిపల్ ,కార్పొరేషన్ కార్యాల యాల్లో అవినీతి కారణంగానే నిర్వాహకులు సులభంగా నో అబ్జెక్షన్ సర్టిఫి కెట్లను సంపాదించగలుగుతున్నా రన్నది. బహిరంగ రహస్యం. అన్ని చోట్లా ఇదే కారణం గా ఫైర్ సేఫ్టీ చర్యలను గాలికి వదిలేసి విశృం ఖలంగా అనుమతులు ఇస్తున్నారన్నది బహిరంగ రహస్యం. కరోనా సమయంలో విజయవాడలోని ఒక ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించి రోగులు పలు వురు మర ణించారు. ఫ్యాక్టరీల్లో, పరిశ్రమల్లో సంభ వించే ప్రమా దాలు వేరు.ఆస్పత్రుల్లో జరిగే ప్రమా దాలు వేరు. ఆస్ప త్రుల్లో సిబ్బంది ఎక్కువ మంది ఉంటారు. పర్యవేక్షణ ఎక్కువ ఉంటుంది. అయినా ప్రమాదాలు సంభవి స్తున్నా యంటే మానవ నిర్లక్ష్యమే కారణమని స్పష్టం అవుతోంది. ఆస్పత్రుల్లో వైద్యు లనూ, ఇతర సిబ్బందిని సస్పెండ్ చేసినంత మాత్రాన పోయిన పిల్లల ప్రాణాలు తిరిగి వస్తాయా? ఈ సస్పె న్షన్లన్నీ తాత్కా లికమే. పిల్లల భద్రత విషయంలో తల్లితండ్రులకే కాదు, సమాజంలో అందరికీ బాధ్యత ఉంది.పిల్లలను స్కూలు నుంచి తీసుకుని వచ్చే వ్యాన్‌లు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు ఎన్నో ఉంటున్నాయి. అన్నింటికన్నా అగ్నిప్రమాదాలు తీవ్రమైనవి. వీటిని నివారించేందుకు ఎక్కడికక్కడ చర్యలు తీసుకోవాలి. ఢిల్లిలో జరిగిన ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బందే కాకుండా,స్థానికులు సాయం అందించడం వల్ల అగ్ని కీలల్లో చిక్కుకున్న పిల్లలు బయటపడ్డారు. అగ్నిప్రమాదాల నివారణకు ఆస్పత్రులపై తరచు తనిఖీలను నిర్వహించాలి.

# చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు ఎప్పుడు?

నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా గత సంవత్సర కాలంగా అక్కడి ప్రజలు, రైతులు పోరాడుతున్నారు. దిలావర్పూర్ ,గుండంపల్లి తదితర బాధిత గ్రామాల ప్రజలు, రైతులు శాంతియుతంగా ప్రజాస్వామ్యయుతంగా వివిధ రూపాలలో పోరాడారు. 140 రోజులుగా రిలే నిరాహార దీక్షా శిభిరాలను నడిపారు. గత అక్టోబర్ 18న వేలాది మందితో దిలావర్పూర్ మండల కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు.ఆ సభకు ఎం.ఎల్.సి కోదండరాం,ప్రజాశాస్త్రవేత్త కె.బాబురావ్ లాంటి వారు హాజరై దిలావర్పూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలనే తమ డిమాండును ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోనప్పుడు మీకు మేమెందుకు సహకరించాలని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను బాధిత ప్రజలు బహిష్కరించారు. ఇథనాల్ ఉత్పత్తి వల్ల ప్రధానంగా రైతులు చేస్తున్న వ్యవసాయం దెబ్బతింటుంది.గాలి, నీరు, వాతావరణం కలుషితమై తమ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్ధకమవుతుందనే ఆందోళన మహిళలలో పెరిగిపోయింది.అంతేగాక చిత్తనూరు(నారాయణపేట జిల్లా)ఇథనాల్ కంపెనీ ఉత్పత్తిని కొనసాగిస్తున్న ప్రస్తుత సందర్భంలో అక్కడ చుట్టుపక్కల బాధిత గ్రామాల ప్రజలు పడుతున్న కష్టనష్టాలను స్వయంగా వెళ్లి కళ్లారా చూశారు.ఆ కంపెనీ చుట్టూ 25 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలకు విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుండడాన్ని స్వయంగా వారు గమనించారు. ఇథనాల్ ఉత్పత్తి వల్ల ఘన, ద్రవ, వాయు రూపాలలో వెలువడే వ్యర్ధపదార్థాల వల్ల వాతావరణంలోకి యధేచ్ఛగా వచ్చి చేరే కర్బన ఉద్గారాల వల్ల ఉష్ణతాపం పెరిగిపోతుంది.కంపెనీ నుండి వెలువడే ఎసిటలిన్, ఫార్మల్డిహైడ్, అక్రోలిన్ లాంటి రసాయనాలు వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదము ఉంది. గర్భస్థ శిశువులు వికలాంగులుగా మారే దుష్పరిణామాలు సంభవిస్తాయని ప్రజా శాస్త్రవేత్తల ద్వార తెలుసుకున్నారు.అట్లాంటి ఇథనాల్ పరిశ్రమను ఇక్కడ ఎట్టి పరిస్థితులలో ఏర్పాటు చేయనీయరాదనే దృఢ సంకల్పానికి వచ్చారు. బాధిత ప్రజలు తమ పోరాటంను ఉధృతం చేయడంతో వారిని భయాందోళనలోకి నెట్టడానికి పోరాటానికి అండగా ఉన్నాడని స్థానిక ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.అంతేకాకుండా దిలావర్పూర్ ,గుండంపల్లి బాధిత గ్రామాలలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను దించారు.ఇథనాల్ వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న రైతులు యువకులపై అక్రమ కేసులు బనాయించారు. ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఇథనాల్ కంపెనీని కొనసాగించడానికి పోరాడుతున్న ప్రజలపై నిర్బంధం, అణిచివేత చర్యలకు పూనుకోవడంతో బాధిత ప్రజలు సహించలేకపోయారు. కంపెనీ యజమానులకు వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి విసిగిపోయిన బాధిత ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో గత రెండు రోజుల క్రితం నిర్మల్ భైంసా జాతీయ రహదారిని వేలాది మందితో దిగ్బంధించారు. మహిళలు వృద్ధులు ముందు వరుసలో ఉండి 12 గంటలు రాస్తారోకోను చేపట్టారు. ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు ఇక్కడ నుండి కదలమనే అల్టిమేటమ్ ఇచ్చారు.రోడ్డు పైనే వండుకుని అక్కడే తింటూ రెండు రోజులు కదలకుండా బైఠాయించారు. బాధిత ప్రజల సంఘటిత పోరాట శక్తి ముందు పోలీసు నిర్బంధం ఏమి పని చేయలేకపోయింది. విధిలేని పరిస్థితులలో దిగివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత ప్రజలతో చర్చించడానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను పంపింది. బాధిత ప్రజలు ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లు ఒకటి: దిలావర్పూర్ ఇథనాల్ కంపెనీని అక్కడి నుండి తరలించాలి. రెండు: రైతులు యువకులు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.మూడు: ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ పై విధించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధులలోకి తీసుకోవాలి.జిల్లా కలెక్టర్ పై డిమాండ్లను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించడమే కాకుండా,దిలావర్పూర్ ఇథనాల్ కంపెనీ చేపట్టిన నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని ఆదేశించారు. తమ డిమాండ్లను నెరవేరుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో బాధిత ప్రజలు తమ నిరవధిక పోరాటాన్ని విరమించారు. దిలావర్పూర్ పరిసర ప్రాంత ప్రజల సంఘటిత పోరాటం ఆవిధంగా విజయవంతం అయ్యింది.దిలావర్పూర్ ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజలు చేసిన సంఘటిత పోరాటం ప్రజాస్వామ్య పోరాటాలకు ఎంతో బలాన్ని యిస్తుంది.అంతేకాదు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఇథనాల్ పరిశ్రమలపై పెద్ద ఎత్తున చర్చ జరగడానికి అవకాశం ఏర్పడుతుంది. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాటంతో స్ఫూర్తిని పొందిన దిలావర్పూర్ ప్రాంత ప్రజలు ఇథనాల్ కంపెనీని రద్దు చేసేవరకు పట్టువిడువలేదు.ఏ పోరాటంతో ప్రేరణ పొంది తమ పోరాటాన్ని విజయం అంచులకు చేర్చారో ఆ పోరాటం, ఆ కంపెనీ మాత్రం నేటికీ కొనసాగుతున్నాయి. చిత్తనూరులో ఏర్పాటైన ఇథనాల్ కంపెనీ భారత దేశంలోనే అతిపెద్దది. ఆ కంపెనీ ఉత్పత్తి చేసే ఇథనాల్ వల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని బాధిత గ్రామాల ప్రజలు పోరాట కమిటీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలు నిరంతరాయంగా శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్దతులలో పోరాడారు. బహిరంగ సభలు,రౌండ్ టేబుల్ సమావేశాలు, ధర్నాలు, పాదయాత్రలు చేశారు. బాధిత ప్రజల ఇథనాల్ వ్యతిరేక పోరాటంలో నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, జి. మధుసూదన్ రెడ్డిలు స్వయంగా పాల్గొన్నారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేస్తామని వారు హామి ఇచ్చారు. బాధిత ప్రజల సంఘటిత పోరాటాన్ని సహించలేని బిఆర్ఎస్ ప్రభుత్వం కాలుష్యాన్ని తరలిస్తున్న ట్యాంకర్ ను పట్టుకున్న రైతులు,ప్రజలపై అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో 22 అక్టోబర్ 2023న క్రూరంగా లాఠీఛార్జ్ చేసింది.వందల మందిపై అక్రమ కేసులు బనాయించింది.చిత్తనూరు,ఎక్లాస్పూర్,జిన్నారం గ్రామాలలో వందల మంది పోలీస్ బలగాలను దించి తీవ్ర నిర్బంధాన్ని ప్రయేగించింది.రైతులు,యువకులు,పోరాట కమిటీ ప్రతినిధులపై థర్డ్ డిగ్రీని ప్రయేగించింది.నెలరోజులు అక్రమంగా జైలులో ఉంచింది.లాఠీ ఛార్జ్ లో తీవ్రంగా గాయపడిన మహ్మద్ ఖాసీం అనే రైతు చికిత్స పొందుతూ చనిపోయాడు. బాధిత ప్రజల న్యాయమైన పోరాటంలో భాగమైన లెక్చరర్ బండారి లక్ష్మయ్య(బాధిత ఎక్లాస్పూర్ గ్రామం) ను సస్పెండ్ చేసింది. ప్రజాస్వామ్యపాలన పునరుద్ధరిద్ధరిస్తామనే హామితో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వము బాధిత ప్రజలపై బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వం కొనసాగించిన దమనకాండపై కనీసం విచారణ జరుపలేదు. కంపెనీని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని మరచిపోయింది.ఆ విషయమే తమకు తెలియనట్లు స్థానిక కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ లు నటిస్తున్నారు.బాధిత గ్రామాల రైతులు, పోరాట కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలను, మంత్రులను, ముఖ్యమంత్రిని కలిసి ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ ఇథనాల్ కంపెనీ రద్దుకు కనీసమైన చర్యలు తీసుకోలేదు. అంతేకాదు బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఒక అడుగు ముందుకేసి రైతులు, పోరాట కమిటీ ప్రతినిధులపై రౌడీషీట్ తెరిచింది. కాలుష్యకారక చిత్తనూరు ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఒక చిన్న ఆందోళన కూడ జరగకుండా పోలీసుశాఖ నేటికీ నిర్బంధాన్ని అలాగే కొనసాగిస్తున్నది. పర్యావరణ అనుమతులను యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్న చిత్తనూరు ఇథనాల్ కంపెనీ పై ఈగ కూడ వాలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కంపెనీ యజమానులకు కాపల కాస్తున్నది. దిలావార్పూర్ ఇథనాల్ కంపెనీ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులదే అని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, బిజెపి తెచ్చిన, బిఆర్ఎస్ అమలు చేసిన ఇథనాల్ పాలసీని రద్దు చేయడానికి పూనుకుంటారా, తెలంగాణలో ఏర్పాటవుతున్న 30 ఇథనాల్ కంపెనీలపై తమ వైఖరి ఏంటో తెలియజేస్తారా అని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఒక సంవత్సర విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ పట్టణంలో జరుగుతున్న మూడు రోజుల రైతు సదస్సు ముగింపు సభలో పాల్గొనడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ సందర్భంగానైనా చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేస్తామని ప్రకటిస్తారని ఎదురు చూస్తున్నారు.మహబూబ్ నగర్ జిల్లా వాసిగా తమ ప్రాంత ప్రజలు, రైతులకు కాలుష్యకారక ఇథనాల్ కంపెనీలు కల్గిస్తున్న కష్టనష్టాల నుండి గట్టెక్కిస్తాడని ఆశిద్దాం.

**– బండారి లక్ష్మయ్య,**
**చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ**

# పాలస్తీనాకు మంచిరోజులు!



పాలస్తీనాపై ఇజ్రాయెల్ దళాలు అడ్డు,అదుపు లేకుండా దాడులు సాగిస్తున్న తరుణంలో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని ఐక్యరాజ్య సమితి తీర్మానం చేయడం, పలు దేశాలు పాలస్తీనాకు దౌత్యపరమైన హెూదాను ఇచ్చేందుకు అంగీకరించడం ముఖ్యమైన పరిణామాలే. దీనికి తోడు నార్వే సహా మూడు దేశాలు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని నిర్ణయించ డాన్ని బట్టి పాలస్తీనాకు మంచిరోజులు వస్తున్నాయని భావించవచ్చు. ఇజ్రాయెల్‌పై పాలస్తీనాకి చెందిన హమా స్ దళాలు జరిపిన దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ అంత కు ఎన్నో రెట్లు దెబ్బతీసేందుకు గాజా ప్రాంతంపై దాడు లు కొనసాగిస్తోంది. హమాస్ దళాల దాడులను భారత్ కూడా ఖండించింది. అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దళాలు చేస్తున్న దాడులనూ ఖండిస్తోంది.కానీ, పాశ్చా త్య మీడియా హమాస్ దాడులనే భూత ద్దంలో చూపి స్తోంది, పాలస్తీనాలో ఇప్పటికీ కొనసాగుతున్న దాడుల్లో ఇంతవరకూ 16వేల మంది పైగా పాలస్తీనియన్లు మర ణించారు. పాలస్తీనా ప్రజలకు వివిధ దేశాల నుంచి వస్తు న్న ఆహారపు ట్రక్కులనూ, వైద్య సదుపాయాలను ఇజ్రాయెల్ దళాలు అడ్డుకుంటున్నాయి. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణహెూమాన్ని అడ్డుకునే శక్తి అమెరికా కి ఉన్నప్పటికీ, అమెరికా అండచూసుకునే ఇజ్రాయెల్ చెలరేగి పోతోంది.ఈ తరుణంలో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం కల్పించే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి 143 దేశాల మద్దతుతో ఆమోదించడం ముమ్మాటికీ కీలక పరిణామమే. మన దేశం మొదటి నుంచి పాలస్తీనాకు మద్దతుగా ఉంది. ఎంతో కాలంగా పాలస్తీనాకు సంఘీ భావంగా నిలుస్తోంది. ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో 25దేశాలు పాల్గొనలేదు. ఈ తీర్మానం అత్యధిక మెజారి టీతో నెగ్గడం ఇజ్రాయెల్‌కి కంటగింపుగా ఉంది. స్వతంత్ర పాలస్తీనాను గుర్తిస్తున్నామని నార్వే, ఐర్లాండ్, స్పెయిన్ లు ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. తూర్పు జెరూసలెం,వెస్ట్ బ్యాంక్,గాజా స్ట్రిప్‌లను కలిపి స్వతంత్ర పాలస్తీనాగా గుర్తించాలని ఈ మూడు దేశాలు నిర్ణయించాయి. ఈనెల 27వ తేదీన ఈ మూడు దేశాలూ అధికారికంగా ప్రకటించనున్నాయి. మధ్య ప్రాచ్యంలో శాంతి కోసమే ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఐర్లాండ్ ప్రధాని సైమన్ హ్యారీస్ వ్యాఖ్యానించారు. మధ్యప్రాచ్యం లో అల్లకల్లోలం సృష్టించడానికి ఇ జ్రాయెల్ సాగిస్తున్న యత్నాలను అమెరికా అడ్డుకోలేకపోవడాన్ని అన్ని దేశా లూ ఖండిస్తున్నాయి. 1967లో జరిగిన మధ్యప్రాచ్య యుద్ధంలో ఈ మూడు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్ర మించుకుంది.గాజాపై ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన దాడు లు మానవత్వానికే మచ్చ తెచ్చాయి. ముఖ్యంగా చికిత్స పొందుతున్న రోగులపట్ల కనికరం చూపకుండా ఆస్పత్రి క్కట ఇజ్రాయెల్ దళాలు బాంబు దాడులు చేశాయి. గాజా ప్రజల పట్ల ప్రపంచ దేశాలన్నీ సానుభూతిని వ్యక్తం చేస్తుంటే ఇజ్రాయెల్ మాత్రం పరమ దాష్టీకంగా వ్యవహ రిస్తోంది. 1948నుంచి ఈ సమస్య నలుగుతూనే ఉంది. ఇజ్రాయెల్‌ని దేశంగా గుర్తించడమే కాకుండా, దానికి ఆయుధ, ఆర్థిక పరంగా అమెరికా సాయాన్ని అందిస్తోం ది. పాలస్తీనాపైనే కాకుండా ఇజ్రాయెల్ దళాలు సిరియా లోనూ, ఇరాన్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ దాడులు జరి పాయి. నార్వే, స్పెయిన్, ఐర్లాండ్‌లపై ఇజ్రాయెల్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.ఈ మూడు దేశాల నుంచి తన దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. హమాస్ దళాలు హంతకులు, రేపిస్టులతో కూడి ఉన్నాయనీ, అటువంటి వారికి గుర్తింపు ఇవ్వడమంటే ఇక సభ్యత, సంస్కారాల కు తావు ఎక్కడుందని ఇజ్రాయెల్ ప్రశ్నిస్తోంది. ఇందుకు బదులుగా ఇజ్రాయెల్‌పై పాలస్తీనా తీవ్ర విమర్శలు చేసింది. పాలస్తీనా సార్వభౌమాధికార ప్రభుత్వంగా అవతరించడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని ప్రపంచ దేశాల శాంతి కాముకులు పేర్కొంటున్నారు. పాలస్తీనా సమస్య పరిష్కారానికి పాలస్తీనా విమోచనా సంస్థ (పిఎల్‌ఓ) నాయకుడు యాసర్ అరాఫత్ ఎంతోకృషి చేశారు. ఆయనపై ఇజ్రాయెల్ ఎన్నోసార్లు హత్యాయత్నా లు జరిపించింది. అరాఫత్ కృషి కారణంగానే ప్రపంచ దేశాల్లో పాలస్తీనా అంటే ఏమిటో, దాని సమస్యలేమిటో తెలిసొచ్చాయి. ఈ విషయంలో అరబ్ దేశాలు పాలస్తీనా కు అండగా నిలిచినప్పటికీ ,ఈ దేశాల్లో అమెరికా మిత్ర దేశాలుగా ఉన్న సౌదీ అరేబియా వంటివి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వస్తున్నాయి. పాలస్తీనా ప్రజలు దశాబ్దాలుగా ఇజ్రాయెల్ దాడులతో అభివృద్ధికి నోచుకో వడం లేదు. పాలస్తీనాలో ఆస్పత్రులు ఇతర మౌలికసదు పాయాలు పెరగకపోవడానికి కారణం అశాంతే. అక్కడ ప్రజలు నైపుణ్యాన్ని, సత్తాను కలిగి ఉన్నప్పటికీ కూడా ఈ దాడుల వల్ల ముందుకు రాలేకపోతున్నారు.

# ఎస్టీ తెగల్లో వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలి

**– తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణా లక్ష్మయ్య**



మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్ : మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో గంగమ్మ గుడి దగ్గర జరిగిన సమావేశానికి సుర్ణపాక రత్నం( గంగారం మండల అధ్యక్షులు) అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, వట్టం ఉపేందర్ (రాష్ట్ర అధ్యక్షులు), వట్టం కన్నయ్య( రాష్ట్ర కార్యదర్శి), మండల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 1996 ఆగస్టు ఆరవ తేదీన ఆవిర్భవించడం జరిగిందని ప్రధాన డిమాండ్ ఎస్టీ తెగలను వర్గీకరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు, బహిరంగ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. %ూ% వర్గీకరణ డిమాండ్ 1996 నుండి 2024 వరకు కొనసాగుతునే వున్నది. కొంత మంది రాజకీయ నిరుద్యోగులు 2017 సంత్సరంలో లంబాడిలను తొలగించాలనే డిమాండ్ తీసుక వచ్చి, ఆదివాసీ సమాజాన్ని గందరగోళ పరుస్తున్నారు. ఈ డిమాండ్ సుధీర్ఘ కాలం కొనసాగే అవకాశం ఉంది. దీని వల్ల నిరుద్యోగులు నష్ట పోతారు. ఉమ్మడిగా %ూ% రిజర్వేషన్లు వుండడం వలన లంబాడాలకే లాభం చేకూరుతుంది ఎప్పుడైతే భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ /ఎస్టీ తెగలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ /ఎస్టీ వర్గీకరణ చేసు కోవచ్చు అని తీర్పునిచ్చింది. ఎస్సీల తో పాటు, ఎస్టీ లకు కూడా వర్గీకరణ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగినది. మొదటి నుండి ఎస్టీ వర్గీకరణ కోసం పని చేస్తున్న తుడుందెబ్బ 2024 ఆగస్టు 3వ తేదీన ములుగు జిల్లా , గోవిందరావుపేట మండలం, పస్రా గ్రామంలో తుడుదెబ్బ రాష్ట్ర కమటీ సమావేశమై ఎస్టీ వర్గీకరణ కోసం కమీషన్ నియమించాలని తీర్మానించడం జరిగింది. వరంగల్ లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఎస్టీ వర్గీకరణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం జరిగితే 15సంఘాలు హాజరై ఎస్టీ వర్గీకరణ కోసం కమీషన్ వేయుటకు అన్ని సంఘాలు ఐక్యం కావాలని తీర్మానం చేయడం జరిగింది. హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఏమావేశంలో ప్రొఫెసర్లు, అడ్వకెట్లు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు,కులసంఘాలు , మేధావులు ఆదివాసీ సంఘాలు పాల్గొని %ూ% వర్గీకరణ చేయవలసిందే అని తీర్మానం చేయడం జరిగింది. ఎస్టీ వర్గీకరణ డిమాండ్ తో అన్ని మండల మహసభలు జరిపి, జిల్లా మహాసభలు పూర్తి చేసి, 22,23, డిసెంబర్ 2024న ములుగు జిల్లా, ఎటూరునాగారం గిరిజన భవనం నందు జరపాలని నిర్ణయించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాతైనా ఆదివాసీల కష్టాలు తీరుతవిలే అనుకుంటే పొడుభుమల చుట్టూ ఫారెస్ట్ అధికారులు కందకాలు తవ్వతనే వున్నారు. ఫారెస్ట్ అధికారుల దూకుడును తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాము. పొడుభుముల కోసం, ఆదివాసీలపై పెట్టిన కేసులను వెంటనే రద్దుచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వస్తే ఏజెన్సీ చట్టాల జోలికి రాదని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, 1సంవత్సరం కాక ముందే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలల్లో గిరిజనేతరులను ఎన్నిక చేయడం "పేసా" చట్టానికి విరుద్ధం, ఇందిరమ్మ కమిటీల్లో తీసుకున్న గిరిజనేత రులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఎస్టీ వర్గీకరణ కోసం కమీషన్ నియమించాలి. ఏజెన్సీలో 29 శాఖలలో 100శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించి, ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్చేస్తున్నాం. ఎటూరునాగారంలో జరుగు రాష్ట్ర మహాసభలలో ఆదివాసీ విద్యార్థి సంఘం,ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కమిటీలను ఎన్ను కోవడం జరుగుతుంది. ప్రతి మండలం నుండి 5 గురు మహిళలను, 5గురు విద్యార్థులను తుడుందెబ్బ మండల కమిటీలే తీసుక రావాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 10 న జరుగు మహబూబాబాద్ జిల్లా మహాసభలకు ప్రతి మండలము నుండి మహిళలు, విద్యార్థులు, రైతులు, యువకులు 50 మంది వరకు తరలించాలని పిలుపు నిస్తున్నామని అన్నారు. అనంతరం మండల కమిటి ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బూర్క యాదగిరి (రాష్ట్ర ఉపాధ్యక్షులు), యాప అశోక్ (విద్యార్థి సంఘం రాష్ట్ర కో కన్వీనర్) ధనసరి రామమూర్తి (రాష్ట్ర ఉపాధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు. సూర్ణపాక రత్నం ను జిల్లా కమితీలోకితీసుకోవడం జరిగిందని, యాప అశోక్ ను విద్యార్థి సంఘం నుండి తుడం దెబ్బ జిల్లా కమిటీలో కిసుకన్నట్లు పేర్కొన్నారు.

అధ్యక్షులు: పెనక వెంకన్న
ఉపాధ్యక్షులు:
1) జోగ రాహుల్
2) చుంచ శ్రీనివాస్
ప్రధాన కార్యదర్శి: కల్తి రమేష్
కార్యదర్శి:
1) ఈసం శ్యామ్ రావు
2) సోలం సంతోష్
సహాయ కార్యదర్శులు:
1) ఈసం నరేష్
2) ఈసం పూర్ణ చందర్
ప్రచార కార్యదర్శి:
1) మోకాళ్ళ నరేష్
2) ఈసం సమ్మయ్య
సాంస్కృతిక కార్యదర్శులు:
1) యాప కాంతి కుమార్
2) దనసరి విఘ్నేష్
కోశాదికారి: బూర్క భరత్

# దళితుల అభ్యున్నతికి కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే శ్రీ గణేష్..



పికెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, తదితరు..

కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 6 : భారత ప్రజాస్వామ్య సౌధానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ 68 వ వర్దంతిని పురస్కరించుకొని పికెట్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ...సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుండా రాజకీయ స్వేచ్ఛ అసంపూర్ణమని అంబేద్కర్ నమ్మారని, అందుకే అంటరానితనం, కుల వివక్ష మీద ఆయన జీవితమంతా పోరాడారని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగ ఫలితంగానే ఇప్పుడు సమాజంలో దళితులకు సమాన హక్కులు లభిస్తున్నాయని , ఆయన దళిత, బహుజనుల కోసం జీవితాతం పోరాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ... అందుకు అనుగుణంగా, ఆయన పోరాటమే స్ఫూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, ఎస్ వెంకటేష్, ముప్పిడి మధుకర్, బద్రీనాథ్ యాదవ్, సి.సంతోష్ యాదవ్, రంగా రవీందర్ గుప్తా, శేఖర్ ముదిరాజ్ ,ఎన్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ప్రపంచ ప్రఖ్యాత మేధావి

**– ఒక కులం మనిషిగా చిత్రీకరించొద్దు**
**– ప్రముఖ అంబేద్కర్ వాదీ**
**– జే బి రాజు రాజ్యాంగ వ్యతిరేక శక్తుల చేతుల్లో రాజ్యాధికారం**
**– మతోన్మాద శక్తులతో మన రాజ్యాంగానికి ప్రమాదమే కేవీపీఎస్**
**– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**




హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాత మేధావి భారత సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేవలం ఒక కుల నాయకుడు గానే చూడవద్దని ప్రపంచ నాయకుడిగా గుర్తించటానికి సంపూర్ణ అర్హత కలిగిన గొప్ప వ్యక్తి అని ప్రముఖ అంబేద్కర్ వారి సామాజిక విశ్లేషకులు జేబీ రాజు అన్నారు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాలులో కేవీపీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు అంబేద్కర్ జీవితం అట్టడుగు వర్గాల కర్తవ్యం అనే అంశంపై జరిగిన సెమినార్కు కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఎం దశరథ అధ్యక్షత వహించారు సభ ప్రారంభాని కంటే ముందు అంబేద్కర్ చిత్రపటానికి జేబీ రాజు టీ స్కైలాబ్ బాబులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అందించిన కాంట్రిబ్యూషన్ ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు ఈ దేశంలో ఉన్న కుల వ్యవస్థ వల్ల మనువాద నీచ సంస్కృతి వల్ల అంబేద్కర్ ను కుల నాయకుడిగా అంటరాని వాడిగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల కాలంలో ఒక ఉపకులం నాయకుడిగా మార్చుతున్నారని చెప్పారు గాంధీ నెహ్రూ కేవలంబ్రాహ్మణ వైశ్యులకు మాత్రమే నాయకుడననప్పుడు మరి5 అంబేద్కర్ ఎందుకు దళిత నాయకుడు అంటున్నారని విమర్శించారు బీజేపీ మోదీ సర్కారు రాజ్యాంగాన్ని మొక్కుతూ దాని మౌలిక పునాదులు పెకిలించే రాజ్యాంగ వ్యతిరేక మతోన్మాదుల చేతుల్లో మన రాజ్యాంగం బందీ అవుతుందని రాజ్యాంగ రక్షణకు నేటి యువతరం నడుం బిగించాలనిఆయన పిలుపునిచ్చారు భారతదేశం లోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భారత రాజ్యాంగాన్ని మొత్తం అవగాహన చేసుకోవాలంటే మొదటగా ఉన్న ప్రియాంబుల్ సరిపోతుందన్నారు ఇంత గొప్ప రాజ్యాంగాన్ని ఈ మతోన్మాద శక్తులు రోజుకో పేజీ చొప్పున తీసివేస్తూ, వీరి పరిపాలనలో దళిత ఆదివాసి మైనార్టీ ప్రజలపై దాడులు , హత్యలు అత్యాచారాలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఉందన్నారు. కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం బహిరంగంగా రాజ్యాంగాన్ని మొక్కుతూ వెనుక నుండి రాజ్యాంగాన్ని మార్చి వారి యొక్క మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రశ్నించే మేధావులను దేశద్రోహం కేసు కింద జైళ్లలోనిర్బంధిస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా వారి అనుయాయులైన కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తీసివేయాలని ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేల ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేసి కోట్ల సంఖ్యలో నిరుద్యోగులను చేసింది. అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉన్న ఉద్యోగాలను తొలగిస్తుంది.వీరి నిరంకుశ పాలనను అడ్డుకోవాలి. మనం రాజ్యాంగాన్ని రక్షించుపోవాలంటే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబించే ఆర్థిక, సామాజిక, మతతత్వ విధానానికి వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సెమినార్ లో కెవిపిఎస్ నగర కార్యదర్శి బి సుబ్బారావు, సీనియర్ అంబేద్కర్ వాధులు జి దయానంద్, జి విజయ్ కుమార్, గిరి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్ అనెగంటి వెంకటేష్ నిమ్స్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి సుశీల కుమారి బి శేఖర్ మహిళా నాయకు రాలు పార్వతి,ధనలక్ష్మి సౌమ్య ,నిహారిక కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం మనోహర్ జి రాములు బి పవన్ వివిధ ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ శ్యామ్ గంధం నాగరాజు ఆదాం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుంది : ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ తగిన గుర్తింపు దక్కుతుంది: ఎమ్మెల్యే**
**– ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం.**
**– ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎంపిక..**





కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 6: రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తూ... కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పలు ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఆలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అండాలు పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని అన్నారు. పాలకమండలి సభ్యులు, ఎండోమెంట్ అధికారులు సమిష్టిగా పనిచేస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కుతుందని తెలిపారు. త్వరలో మరిన్ని నామినేటెడ్ పదవులు పలువురు నాయకులు, కార్యకర్తలకు రానున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను కంటోన్మెంట్ లోని ప్రజలకు పార్టీ కార్యకర్తలు వివరిస్తూ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఆలయ చైర్మన్ గా రేపాల వెంకటేశ్వర్లు.. వెస్ట్ మారేడుపల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ చైర్మన్ గా రేపాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఆలయానికి రెండవసారి చైర్మన్ గా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో దాతలు, ప్రభుత్వ సహకారం తో మరింత అభివృద్ధి చేసేందుకు పని చేస్తానని చెప్పారు. ఆలయ కమిటీ సభ్యులుగా పి. నర్సింగరావు, ఎం. రామ్మోహన్, కె. పరమేష్, కె. పద్మజ,పి. బాలరాజ్, పి. శ్రీనివాస్, ఎక్స్ అఫిషియల్ సభ్యుడిగా టి. రాజేశ్వర శర్మ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, ఆలయ ఈవో అరుణ కుమారి, మాజీ చైర్మన్ సి. సంతోష్ యాదవ్, నాయకులు బద్రీనాథ్ యాదవ్, తేలుకుంట సతీష్ గుప్తా, సంకి రవీందర్, సురవి శ్యాంసుందర్ రెడ్డి, కే. సరిత, సి. వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# బడుగుజీవులా ఆశాజ్యోతి అంబేద్కర్ 68 వర్ధంతి నివాళి...



సిద్దిపేట కొండపాక :– సిద్దిపేట జిల్లా కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ కొండపాక మండలం అధ్యక్షులు వేముల బాబు. ఏపీ ఎమ్మెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు. ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కొండపాక మండల అధ్యక్షులు వేముల బాబు మాట్లాడుతూ. భారత రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు అందించిన మహా గొప్ప మేధావి మహానీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగిందని అన్నారు ఆయన ఆలోచన విధానాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలియజేశారు. ఏపీఎంఎస్ వ్యవస్థాపక జాతియా అధ్యక్షులు. సిరిసినగండ్ల గ్రామ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలోనే అనగారిన వర్గాలకు బహుజనులకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయ వెనుకబడిన వర్గాలకు కుల మతాలకు తేడా లేకుండా ఆ మహానుభావుడు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ మరోసారి అంబేద్కర్ చేసిన పోరాటాలను తన చరిత్రను భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా పల్లె పల్లెకు గడపగడపకు అంబేద్కర్ పూలే ఆలోచన విధానాన్ని తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చెంది కరుణాకర్. కాంగ్రెస్ పార్టీ కొండపాక మండలం మైనార్టీ అధ్యక్షులు ఎండి అరిఫ్. కనకయ్య. శేఖర్. గ్రామ కార్యదర్శి స్వాతి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించిన ఎమ్మెల్యే మందుల సామేలు



శాలిగౌరారం మండలం: శాలిగౌరారం మండలం కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వేముల గోపినాథ్ , శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బొల్లికొండ గణేష్ లు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శుక్రవారం యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, గూని వెంకటయ్య, ఇంతియాజ్, నరిగే నర్సింహా, చింత ధనంజయ్య, బోడ అరుణ్ కుమార్, వడ్లకొండ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు పోరాడాలి

**– అసమానతలు లేని సమాజం కోసంవిద్యార్థులు పాటుపడాలి**
**– ప్రొఫెసర్ సుంకర జ్యోతి ప్రిన్సిపల్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల**



హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ : భారత దేశ రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో ఆ మహనీయుడికి ఘననివాళి అర్పించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ అధ్యక్షత వహిస్తూ డా బీ.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని విద్యాసంస్థల్లో అమలవుతున్న కుల అంతరాలను బద్దలు కొట్టి, కుల, మత, జాతి వివక్ష లేని సమాన విద్యకై పోరాడాలని విద్యార్థులకు పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా వచ్చిన యూనివర్సిటీ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకర జ్యోతి, తెలుగు విభాగం ఆచార్యులు చింతం ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అసమానతలు, ముఖ్యంగా నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను ప్రశ్నించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించేలా స్వేచ్ఛ, సమానత్వం, స్వపరిపాలనకై పాటుపడేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కో–కన్వీనర్ గణేష్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నగేష్, కిరణ్, సంధ్య, గీతాంజలి, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డా. బీ ఆర్ అంబేద్కర్ కి నివాళి అర్పించారు.

# లీగల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కొమ్ము రాజశేఖర్



నల్గొండ జిల్లా: నల్గొండ జిల్లా దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కొమ్ము రాజశేఖర్ ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ విభాగానికి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ము రాజశేఖర్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు,స్థానిక సీనియర్ న్యాయవాదులు నిమ్మకంటి గౌరీ శంకర్, మహ్మద్ ముస్తాఖ్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొత్త పర్యాటక విధానంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష !

తెలంగాణ కొత్త టూరిజం పాలసీని డిసెంబర్ 31లోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి దుబాయ్, సింగపూర్, చైనా వంటి దేశాలు అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. పర్యాటక విధానం రూపొందించే అంశంపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. పర్యాటక రంగం అభివృద్ధికి రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ గత పదేళ్లలో ప్రత్యేకమైన పాలసీ లేకపోవడం వల్ల నష్టపోయాం. హైదరాబాద్ వాతావరణం 365 రోజులు బాగుంటుంది కాబట్టి అత్యుత్తమైన పాలసీని తయారు చేయాలని చెప్పారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశం, ఆస్కారం ఉన్న ప్రాంతాల గురించి సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పర్యాటక అభివృద్ధి సంస్థ రూపొందించిన పర్యాటక ప్రాంతాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్ ను ఆవిష్కరించారు. టైగర్ రిజర్వు ఫారెస్ట్ లను దేవాలయాలతో కనెక్ట్ చేయడం, రిజర్వు ఫారెస్ట్ ప్రాంతాల్లో పర్యాటకులు పెరిగేలా చూడాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం వల్ల టెంపుల్ టూరిజం గణనీయంగా పెరిగిందని, రొటీన్ టూరిజం కాకుండా కాన్సెప్ట్ టూరిజంపై దృష్టి సారించడం వంటి పలు అంశాలను సీఎం సూచించారు.

## నేడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం




కరీంనగర్, తెలంగాణ సేన న్యూస్ : డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమావేశం శనివారం న కరీంనగర్ సివిల్ హాస్పిటల్ చౌరస్తా సమీపంలోనీ ఆర్ ఎం పి సమావేశ భవనంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము గణేష్ తెలిపారు. డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని, జిల్లాకు సంబంధించిన డిజిటల్ మీడియా ఎడిటర్స్ మరియు రిపోర్టర్స్ ఈ సమావేశం లో పాల్గొని చర్చించాలని ఆయన కోరారు.. వివరాలకు సెల్ : 9948590162 ను సంప్రదించాలని తెలిపారు

## రాజ్యాంగ రూపకర్త శ్రీ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గారికి ఘన నివాళి



సికింద్రాబాద్,తెలంగాణ సేన న్యూస్ : దేశానికి వెన్నెముకగా నిలచి భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసి, సమూల మార్పులు తీసుకొచ్చి ప్రజలందరికి సమాన హక్కులు కలిపించిన డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ బౌద్ధికంగా లేకపోయినా చెప్పిన మాటలు, వేసిన బాటలు, చేసిన ఘనమైన మార్పులు, చట్టాలలో సజీవంగానే ఉన్నారు. ప్రతిఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలి, చట్టాలను ఖచ్చితంగా అమలు పరచినప్పుడే దేశంలో ఆకలి చావులు, అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయులు అంటూ ఎవ్వరూ ఉండరు, ప్రతిఒక్కరికి నాణ్యమైన ఆహారం, వైద్యం, విద్య, ఆశ్రయం అందుతాయి. చట్టాలు కఠినంగా ఖచ్చితంగా అమలు పరిస్తే పెనుమార్పులు జరిగి ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా భారతదేశం మొదటిస్థానంలో ఉంటుంది. అంబెద్కర్ కి స్కై ఫౌండేషన్ తరపున ఘనమైన నివాళిని అర్పించి జి.ఎహ్.ఎం.సి కార్మికులకు బిస్కెట్స్ , నీళ్ల ప్యాకెట్స్ అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు జి.రణధీర్ గౌడ్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సీతఫలమండిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు.అంబేద్కర్ విశేష కృషిని, ఆయన అందించిన స్ఫూర్తిని చాటేందుకు కేసీఆర్ గారి హాయంలో ట్యాంక్ బండ్ దగ్గర ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహంగా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి "డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్" అని కేసీఆర్ గారు నామకరణం చేశారు అని ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ నాయకులు సీతారాం,బి అర్ ఎస్ నాయకులు లలిత,లక్ష్మి,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మన ఊరిలో ఇందిరమ్మ ఇల్లు

**– మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**



కొత్తగూడ తెలంగాణ సేన కొత్తగూడ %డ% గంగారం ఉమ్మడి మండలాలకు భారీ ఎత్తున ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క గారు , రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు పేదవారి సొంతింటి కల సహకారం చేస్తామని హామీ ఇచ్చి భారీగా నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రకటించినందుకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య %డ% సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు వారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులకు వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య మాట్లాడుతూ.. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవి ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు గత గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేరుకే డబల్ బెడ్ రూమ్ తప్ప ఏ గ్రామానికి ఇచ్చిన దాఖలు లేవు ప్రతి అర్హులైన నిరుపేదలందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అందిస్తుంది దీనిని ప్రజలు అందరూ సద్విని చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కారోజు రమేష్ మాజీ జెడ్పిటిసి, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ , ముసుకు వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బుర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, అజ్మత్ పాషా మైనార్టీ సెల్, ఉపేంద్ర చారి, వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి, సిరిగిరి సురేష్, అనిల్, కత్రోజు బిక్షపతి బిసి సెల్ మండల నాయకులు, శిరబోయిన కళ్యాణ్, వెంకటేష్, కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్ల తో ఎంతోమంది ఉన్నత స్థానానికి చేరుకున్నారని గుర్తు చేసిన మర్రి పురురవ రెడ్డి



సికింద్రాబాద్,తెలంగాణ సేన న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకొని , ఉదయము బిజెపి యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలసి బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయిగూడ ఐడిహెచ్ కాలనీలో , కీస్ బ్లాక్ కమ్యునిటీ హాల్ వద్ద మరియు పద్మారావు నగర్ హమాలి బస్తి ప్రారంభపాంతంలో ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలను వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మర్రి పురురవ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనంపై అలుపెరుగని సమరాన్ని చేశారని , రాజ్యాంగ నిర్మాణంలో అట్టడుగు వర్గాల శ్రేయస్సు కొరకు రిజర్వేషన్ల విధానాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. వారి కృషి వలన ఈ రోజు అమలు అవుతున్న రిజర్వేషన్లతో ఎంతో మంది ఉన్నత స్థానానికి చేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు అంగముత్తు శ్రీనివాస్ , కె. కృష్ణ , అంబాలా ఈశ్వర్ బాబు , శ్రీకాంత్ , గుంటి సత్యనారాయణ , కుమార్ , యం. రఘునాథ్ గౌడ్ , యం. విజయ్ కుమార్, మాంచాల గోపి , ఎ. స్వామి , గోపి శ్రీనివాస్ , దొండే సురేష్ , బి. వికాస్ , కె. నరేష్ , బొజ్జ నర్సింగ్ రావు , పార్శి పరమేశ్ , యన్. వెంకటేశ్వర రావు , మెయిన్ బాయ్ , సంకత్ వాళ్ళ వంశీ , శ్రవణ్, అనిత మాధవి, మరియా తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థి ఆత్మహత్య..

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురం ఏపీ గురుకుల పాఠశాలలో టెన్త్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పదో తరగతి చదువుతున్న ముద్దాడ దిలీప్ కుమార్ పాఠశాల ఆవరణలో నిర్మాణంలో వున్న భవనంపైన పిల్లరు భీమ్ కు స్కిప్పింగ్ తాడుతో ఉరి వేసుకుని పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దిలీప్ కుమార్ జలుమూరు మండలం పర్లాం మాకివలస గ్రామానికి చెందినవాడు. ఈ విద్యార్థి ఆరో తరగతి నుంచి ఈ పాఠశాలలో చదువుతున్నట్లు విద్యార్థులు తెలియజేస్తున్నారు.

## ఆదాయానికి మించిన ఆస్తులు

శ్రీకాకుళం %–% మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పీఏ గోండు మురళిని ఎసిబి అధికారులు గత అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. అంతకు ముందు ఆయన నివాసంలోనూ, బంధువుల ఇళ్లలోనూ గురువారం ఉదయం నుంచి సోదాలు నిర్వహించారు.. ఈ సోదాలు అర్ధరాత్రి వరకూ కొనసాగాయి. సుమారు రూ. 60 కోట్ల మేర అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అధికారులు మురళిని అరెస్ట్ చేసి అర్ధరాత్రి విశాఖపట్నం తరలించి ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపరిచారు. దీంతో న్యాయమూర్తి మురళికి జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. ఇది ఇలా ఉంటే వైసీపీ నేత . ధర్మాన కృష్ణదాస్ మాజీ పీఏ గొండు మురళీ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే అభియోగాలపై ఇటీవల ఏసీబీ అధికారులకు ఫిర్యాదు అందింది. ఏసీబీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ అతుల్‌సింగ్ ఆదేశాల మేరకు ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. ఆయన ఉంటున్న శ్రీకాకుళం జిల్లాతోపాటు విశాఖలోనూ ఏకకాలంలో ఆరు చోట్ల తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తన బృందంతో మురళీ నివాసంతోపాటు విధులు నిర్వహించిన చోట, బంధువుల ఇళ్లల్లో సోదాలు చేపట్టారు. అక్కడ లెక్కకు మించిన ఆస్థుల గుర్తించారు.. దీంతో అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



కొత్తగూడ తెలంగాణ సేన ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలంలో అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన లిములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్ గారు, ప్రజా ప్రతినిధి నెహ్రూ నాయక్ గారు కొత్తగూడ ఎక్స్ సర్పంచ్ బుపతి తిరుపతి, ఎక్స్ ఎంపీటీసీ నానుబోతుల స్వప్న లింగన్న యాదవ్, బానోత్ సుగుణ కిషన్ నాయక్, అజ్మీరా రజిత రమేష్ నాయక్, జిమ్మిడి వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకన్న, పశుల గట్టయ్య, బొల్లు రవి, వాసం వెంకన్న,ఉల్లేంగుల బలకోమురు, ఆవుల రమేష్, బొడ బిక్షపతి, పత్తి పకా వెంకన్నచారి, బండి శివాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు.

**– అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**

**– ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు**

ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 6 ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు జాతీయ తెలంగాణ మాలమహానాడు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏటూరు నాగారం లో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వర్ధంతి కార్యక్రమంలో జాతీయ తెలంగాణ మాల మహానాడు నాయకులు. దళిత సంఘాల నాయకులు. అంబేద్కర్ వాదులు. పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులర్పించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు. గంపల శివకుమార్ దళిత సంఘాల నాయకులు నామ కరం చ%శీ%దు గాంధీ. చెన్నూరి బాలరాజు. వేల్పుల సమ్మక్క.. మాజీ ఎంపీటీసీలు బెడిక రమేష్. వావిలాల నరసింహారావు. తదితరులు పాల్గొని.అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం చేయాలి అన్నారు %ణతీ% బిఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి. వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో 'మహాద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక కుట్రల వలన అవి ఆచరణ సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమైనవి. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారత్' అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశారు. అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయికి విస్తరించాయి. అవి 'బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు. అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను పొందుపరిచారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా వెలు గొందాడు. పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించాడు. అగ్రకులాల కుట్రలు వేదించి అందిరికీ ఓటు హక్కును కల్పించి, రాజకీయ సమానత్వం సాధించాడు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారు జీవిత చరమాంకంలో అంబేద్కర్ 'నా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉంది' అని ప్రకటించి హిందూ కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. 1956 డిసెంబర్ మతాన్ని వీడి మానవీయ విలువలతో 6న తుది శ్వాస విడిచారు. నేడు ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే. అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని



ప్రసాదిస్తుంది. ఆయన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలపై లక్ష పేజీల సాహిత్యాన్ని మనకు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి.

నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక అస మానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ను ప్రపంచ మేధావిగా గుర్తించిది. ఆయన జయంతిని 'ప్రపంచ చెప్పక విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ విషయం కానీ, ఇప్పటికి ఆయనను దళిత నాయకుడుగా మాత్రమే సమాజం కీర్తించడం బాధాకరం. అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన విశ్వమానవుడు. నేడు మనమంతా రాజ్యాంగం – వ్యవస్థ కల్పించిన హక్కులతో విలాస జీవితాలు అనుభవిస్తున్నాము తప్ప, ఆయన ఉద్యమ రథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో విఫలమవుతున్నాము, అయినప్పటికీ అగ్రకుల పార్టీలు ఆర్థికంగా బలహీన వర్గాలకు 10శాతం %జుఔ% రిజర్వేషన్లు కల్పించుకొన్నాయి. ఇది వారి జనాభా కన్నా అధికం. అయినప్పటికీ వెనకడిన వర్గాలు ఈ విషయాన్నీ ప్రశ్నించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దేశంలో మెజార్టీ జనాభా గల బీసీ, ఎస్సీ, ఎస్టీలు చేయాల్సింది రాజ్యాధికార యుద్ధం తప్ప మరోటి కాదు. నేడు అన్నివర్గాల ఆత్మఘోషను వినిపించే భారత రాజ్యాంగ ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. అగ్రకుల పార్టీలు ఒకటై రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నాయి. రాజ్యాంగ రక్షకులు ఒకవైపు రాజ్యాంగాన్ని మార్చేందుకు సంకల్పించిన శక్తులు మరొకవైపుగా దేశ రాజకీయ యుద్ధం జరుగుతుంది. కావున ఎన్నికల్లో అగ్రకుల ఆధిపత్య పార్టీలకు వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార యుద్ధం చేయాలి. అప్పుడే సామాజిక, ఆర్థిక సమానత్వం సాదించబడుతుంది. స్వేచ్ఛ, పన్న సమానత్వం, సోదర భావం అనే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగుతుంది. అంబేద్కర్ కోరుకున్నది కూడా అదే. అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ తెలంగాణ మాల మహానాడు నాయకులు దళిత ప్రజాసంఘాల నాయకులు. గంపల శివకుమార్. నమ కరం చందు గాంధీ. చెన్నూరి బాలరాజు. వేల్పుల సమ్మక్క. మాజీ ఎంపీటీసీలు. బెడికె రమేష్. వావిలాల నరసింహారావు. గద్దల నవీన్. కర్రీ రవికుమార్. సునార్కాని శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత మహానేతకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ తెలంగాణ సేన స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్, ఇర్పా రాజేశ్వర్ మాజీ సర్పంచ్, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముసుకు వెంకన్న కిసాన్ సేల్ మండల అధ్యక్షులు, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, బుర్కా నరేందర్, వల్లెపు రంజిత్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కట్రోజు బిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు, వెంకటేష్ వెంకన్న, అనిల్ సోలేం వెంకన్న, వీరన్న కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



నర్సంపేట, వరంగల్, తెలంగాణ సేన న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత శ్రీ. డా??. బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి పురస్కరించుకుని నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ. పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తి మరువలేనిది వారు వేసిన అడుగుల్లో వారు ఇచ్చిన రాజ్యాంగ పరిధిలో మానవాళి నడుస్తుంది. వారి ద్వారా ప్రపంచంలోని దేశాలలో భారతదేశం అభివృద్ధి పథంలో పరిగెడుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పట్టణ అధ్యక్షులు,జిల్లా నాయకులు, క్లస్టర్ బాధ్యులు మాజీ ఎంపీటీసీ లు పట్టణ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల



తెలంగాణ తల్లి విగ్రహ రూపంపై ఉత్కంఠ వీడింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను శుక్రవారం విడుదల చేసింది. డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ నమూనాను నేడు విడుదల చేశారు. సాధారణ మహిళను పోలినట్లుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. ఇరవై అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు చేయనున్నారు. కాళ్లకు పట్టీలు, మెట్టెలు, పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర, మెడలో కంటి, చేతిలో మొక్కజొన్న, వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి.

**తెలంగాణ తల్లి నూతన రూపం..**

'తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజల అస్థిత్వం. తెలంగాణ తల్లి, తెలంగాణ ప్రజల మాతృమూర్తి. తెలంగాణ చరిత్ర, అరుదైన పోరాటాల చరిత్ర. దశాబ్దాల పోరు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో వేలాది అమరుల త్యాగాలతో, సోనియా గాంధీ ఆశీర్వచనాలతో సాధించింది తెలంగాణ రాష్ట్రం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవాన విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సకల బహుజనులు సాదించిన విజయం.. నూతన తెలంగాణ తల్లి రూపకల్పన తెలంగాణ సాంప్రదాయాన్ని, బహుజనుల ఉద్యమ బాగస్వామ్యాన్ని, పోరాట స్ఫూరిని వ్యక్తపరుస్తుంది. పూర్వ తెలంగాణ తల్లి రాచరికపు హావభావాలు, వాస్తన ప్రజానికం సంస్కృతికి భిన్నంగా, ధనిక స్త్రీగా చిత్రీకరించడం జరిగింది. ఈ కారణంగా చాలామంది ప్రజల మన్ననలు పొందలేక పోయిందనడంలో అతిశయోక్తి లేదు. ఒక దేవతామూర్తికి, మాతృమూర్తికి ఎంత వ్యత్యాసం ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ తల్లి. బోనాలు, బతుకమ్మ, సమక్క సారాలమ్మ, సదర్ పండుగలతో, విశిష్ట శిల్ప సంపదలతో, చేతివృత్తులు, చేనేత ప్రతిభలత విరజిమ్మ తన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నూతన తెలంగాణ తల్లి సాంప్రదాయపు స్త్రీమూర్తిగా, సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షల స్ఫూర్తిగా, భరతమాత ముద్దు బిడ్డగా తెలంగాణ భావితరాల విశ్వాస స్ఫూర్తిగా, అందరిని ఆకుట్టుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. మొదటి తెలంగాణ తల్లి విగ్రహ పూపకల్పన చేసింది కూడా ప్రోఫెసర్ గంగాధర్. నాటి ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకే నాటి తెలంగాణ తల్లి రూపకల్పన జరిగిందని ఆయన అన్నారు. ప్రొ. గంగాధర్ రూపొందించిన నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని, కాంస్య విగ్రహంగా చేసింది ఎం.వి.రమణారెడ్డి. రమణారెడ్డి ప్రముఖ శిల్పి. 1966లో జన్మించిన ఎంవీ రమణారెడ్డి ఎన్నో దేశాలను తిరిగి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తన కళద్వారా అందరి మన్ననలు పొందారు. తెలంగాణ అమరజ్యోతి, సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న శ్రీ రాజీవ్ గాంధి గారి విగ్రహం రమణారెడ్డి రూపొందించిన శిల్పాలు.

# సర్కార్ ఊరట



-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులకు చుక్కెదురవడంతో పిటిషన్ కొట్టివేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంలో ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు సవాలు చేశారు. జస్టిస్ పి ఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు ఎవరూ ప్రిలిమ్స్ పరీక్షలు పాస్ కానందున మెయిన్స్ వాయిదా వేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని, దీనివల్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియ తీవ్ర జాప్యమవుతుందని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**పేపర్ లీక్**

కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల కోసం రెండుసార్లు పరీక్షలు నిర్వహించగా.. ఒకసారి పేపర్ లీక్ అవడం కారణంగా, మరొకసారి నిర్వహణ లోపం కారణంగా రద్దు అయ్యాయి. రెండోసారి నిర్వహించిన పరీక్ష ఫలితాలను వెల్లడించేలా అనుమతివ్వాలని సుప్రీంకోర్టును గత ప్రభుత్వం కోరింది. అయితే, ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోగా.. సుప్రీం కోర్టు అనుమతిచ్చింది. దాంతో టీఎస్పీఎస్సీ 503 పోస్టులకు మరో 60 పోస్టులను కలిపి కొత్తగా 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది.

**వయో పరిమితి పెంపు..**

గ్రూప్ -1 నోటిఫికేషన్ విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది టీఎస్పీఎస్సీ. వరుసగా రెండుసార్లు పరీక్ష రద్దు కావడం, రెండేళ్లు ముగియడంతో.. వయో పరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచింది. దీంతో 46 ఏళ్ల వరకు అభ్యర్థులు ఈ గ్రూప్ 1 పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగాలను భర్తీ చేసే క్రమంలో ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవో 29 పెద్ద వివాదాన్నే రేపింది. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, దీనిని రద్దు చేయాలని అభ్యర్థులు చేసిన విషయం తెలిసిందే. ఇందులో 354 పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా ఇతర రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు. ఇవి పోగా మిగిలిన 209 పోస్టులకుగాను 1:50 నిష్పత్తిలో ప్రిలిమినరీ పరీక్షలో టాప్ 10,450 ర్యాంకులు సాధించిన వారందరినీ మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు. వీరిలో టాప్ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కూడా ఉంటారు. ఇక 354 పోస్టులకు 1:50 నిష్పత్తి చొప్పున 17,700 మంది రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ జీవో నెంబర్ 29 కింద మొత్తం 563 పోస్టులకూ రిజర్వేషన్ కేటగిరీతో నిమిత్తం లేకుండా 1:50 నిష్పత్తి ప్రకారం మొత్తం టాప్ 28,150 ర్యాంకులు సాధించిన వారందరినీ గుంపగుత్తగా మెయిన్స్‌కు ఎంపిక చేశారని అభ్యర్థులు చెబుతున్నారు.

**రిజర్వేషన్ కేటగిరిలో..**

అయితే ఈ విధానంలో ఒకవేళ ఏదైనా రిజర్వ్‌డ్ కేటగిరీకి అభ్యర్థులు తక్కువ పడితే 28,150 తర్వాతి వారిని తీసుకుంటున్నారని, ఓపెన్ కేటగిరీ కింద అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరిలో కలుపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు పూర్తి విరుద్ధమని పేర్కొంటున్నారు. అందువల్ల జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జీవో 55కు అనుగుణంగా మొత్తం 563 పోస్టులకు ఎంపిక చేపడితే 28,150 మందికి మాత్రమే మెయిన్స్‌కు అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. కానీ.. జీవో 29వల్ల అదనంగా మరో 3,233 మందిని మెయిన్స్‌కు ఎంపిక చేశారని, దీంతో మొత్తం అభ్యర్థులు 31,383 మంది అయ్యారని వివరిస్తున్నారు. జీవో 55 ప్రకారమే మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

**జీవోలు ఏం చెబుతున్నాయి?**

జీవో 29లో రిజర్వేషన్‌ల ప్రకారం కాకుండా.. నేరుగా మల్టీజోన్ పోస్టుల సంఖ్యకు 50 రెట్ల మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అప్పుడు రిజర్వుడు కేటగిరీల్లో అభ్యర్థుల సంఖ్య 1:50 నిష్పత్తి కంటే తక్కువగా ఉంటే, ఆ తర్వాత మెరిట్ వారిని కూడా అదనంగా తీసుకుంటారు. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ నిబంధనల్లోని రూల్ 22, 22ఏ ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇందుకోసం జీవో 55లోని అంశం 'బి'లో మార్పులు చేసి జీవో 29ని ప్రభుత్వం జారీ చేసింది. జీవో 55 ప్రకారమైతే.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థుల ఎంపికను మల్టీజోన్ వారీగా ఉన్న పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరిస్తూ కమ్యూనిటీ, జెండర్, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, స్పోర్ట్స్ తదితర కేటగిరీల్లో 1:50 నిష్పత్తిలో గుర్తిస్తారు. దీని ప్రకారం గతంలో 503 పోస్టులకు 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండేది.

## విగ్రహంపై వివాదం



-మొదటిపేజీ తరువాయి

ఉంటే వచ్చే నష్టం ఏమిటని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. మరో మూడు రోజుల్లో కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో కొత్త విగ్రహానికి సంబంధించిన రూపం బయటకు వచ్చింది. ఓ సాధారణ మహిళను తలపించేలా విగ్రహం ఉండగా.. గత విగ్రహానికి ప్రస్తుత విగ్రహానికి పోలికల్లో ఎన్నో తేడాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహం రూపాలను మార్చడం సరికాదని బీజేపీ అంటోంది. ఇటీవల తెలంగాణ గేయం విషయంలోనూ వివాదం నెలకొన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం పాత గేయం స్థానంలో కొత్త గేయాన్ని తీసుకొచ్చింది. తాజాగా తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రూపాన్ని మారుస్తూ ఓ సాధారణ మహిళ రూపాన్ని తలపించేలా కొత్త రూపాన్ని రూపొందించింది.

అప్పటికీ.. ఇప్పటికీ తేడాలివే..

పాత తెలంగాణ తల్లి విగ్రహంలో తెలంగాణ తల్లి జరీ అంచు పట్టు చీర ధరించగా.. కొత్త విగ్రహంలో పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర ధరించి ఉంది. పాత విగ్రహంలో తలకు కిరీటం, చేతిలో బతుకమ్మ ఉండగా.. కొత్త విగ్రహంలో కిరీటం, చేతిలో బతుకమ్మ లేదు. గత విగ్రహంలో తెలంగాణ తల్లి చేతికి బంగారు గాజులు ఉండగా, ప్రస్తుతం మట్టి గాజులు ధరించి తెలంగాణ తల్లి విగ్రహం కనిపిస్తోంది. గత విగ్రహం రాజమాతలా ఉందనే విమర్శలు రాగా.. కొత్త విగ్రహం సాధారణ మహిళ రూపాన్ని తలపిస్తోంది. పాత విగ్రహంలో వెండి మెట్టెలు, నగలు కిరీటం ఉండగా.. కొత్త విగ్రహంలో మెడలో కంటి ఆభరణం మాత్రమే కనిపిస్తోంది. పాత విగ్రహంలో కుడి చేతిలో మక్క కంకులు ఉండగా.. కొత్త విగ్రహం కుడి చేతిలో అభయ హస్తం కనిపిస్తోంది. పాత విగ్రహంలో ఎడమ చేతిలో బతుకమ్మ ఉండగా.. కొత్త విగ్రహంలో ఎడమ చేతిలో వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి. రెండు విగ్రహాల రూపాలకు స్పష్టమైన తేడా కనిపిస్తోంది.

## రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

**ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం**

సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## కేసీఆర్ హయాంలో విద్యా వ్యవస్థ సర్వనాశనం..

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ...తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. ఇంటిగ్రేటెడ్ పాఠాశాలలతో అన్నికూలల అభివృద్ధికి పునాదులు పడుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ హయాంలో విద్యవ్యవస్థను సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయమనే నినాదంతో ముందుకు కొనసాగుతున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడంలో భాగంగానే 800 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తుండటం సంతోషదాయకమని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ సంవత్సర కాలంలో ఇరిగేషన్, విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**ఉద్యోగాలు భర్తీ చేశాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

గురుకుల, డీఎస్సీ బోర్డుల ద్వారా విద్యార్థులకు న్యాయమైన విద్య అందించేందుకు ఉద్యోగాల భర్తీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కోట్లు ఖర్చైనా విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సమీకృత పాఠశాలతో నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో వరి సాగు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

మంత్రి ఉత్తమ్ హయాంలో హుజూర్ నగర్, కోదాడ అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో వరి సాగు జరిగిందని అన్నారు. గురుకులాల్లో అరకొర వసతులను అధిగమించడానికి సమీకృత పాఠశాలల నిర్మాణం చేపట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

## అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ నాయకుడు ఇంటికి వచ్చి రెండు చేతులు జోడించి దండం పెట్టేవాడు కాదు అన్నారు. హిందూ వివాహ చట్టం ద్వారా అనగదొక్కబడిన మహిళలకు హక్కులు కల్పించారని అందుకోసం ఆయన తన న్యాయశాఖ మంత్రి పదవిని వదులుకున్నారని గుర్తు చేశారు. ఆయన కృషి ద్వారా వచ్చిన హిందూ వివాహ చట్టం మూలంగా మహిళలకు ఆస్తిలో వాటా, విడాకులకు చట్టబద్ధత లభించింది అన్నారు. మహిళలకు మెటర్నిటీ లీవ్, మైనింగ్ లేబర్ యాక్ట్ ఇవన్నీ ఒక వర్గానికి సంబంధించిన హక్కులు కాదు అన్నారు. 8 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు మేడే సందర్భంగా అందరూ దండ వేయాలని అన్నారు. అంబేద్కర్ మనదేశంలో పుట్టడం మనందరి అదృష్టం, ఆయన ద్వారా అద్భుతమైన రాజ్యాంగం మన దేశానికి అందుబాటులోకి వచ్చింది అన్నారు. బాబాసాహెబ్ జీవితంలోని అనేక సంఘటనలను ఆయన పాజిటివ్గా తీసుకున్నారని.. బడిలో కూర్చునే అవకాశం ఇవ్వకపోయినా బడి బయట కూర్చుని పంతం పట్టి చదువుకుని కొలంబియా విశ్వవిద్యాలయం వరకు వెళ్లారని నేడు యావత్ ప్రపంచం బాబాసాహెబ్ గురించి మాట్లాడుకునే స్థాయికి చేరుకున్నాడని అన్నారు. సమాజంలో అసమానతలు తగ్గించడానికి ఆయన అనేక విద్యాసంస్థలు స్థాపించారని తెలిపారు. భారతదేశంలో సకల సమస్యల పరిష్కారానికి భారత రాజ్యాంగం ఒక్కటే ఆధారం అని మనమంతా బలంగా విశ్వసిస్తే అది మనల్ని కాపాడుతుంది అన్నారు. ప్రియాంబుల్ ను అందరూ నెలకు ఒకసారైనా చదవాలని, భారత రాజ్యాంగ సారం మొత్తం ఆ ఒక్క పేజీలో ఉంటుందని తెలిపారు. తాను ప్రియాంబుల్ అమలు నిత్యం ప్రయత్నిస్తానని తెలిపారు. మనదేశంలో అద్భుతమైన మానవ వనరులు ఉన్నాయి అవి జాతుల మధ్య పోరాటంతో నిర్వీర్యం అవుతున్నాయి, అది లేకుండా ఉంటే భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండేది అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ చూపిన మార్గాన్ని యావత్ రాష్ట్ర ప్రభుత్వం బలంగా విశ్వసించి ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఒక ఏడాదిలో రెసిడెన్షియల్ పాఠశాలలకు 70 కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ఒక ఏడాదిలోని 5 వేల కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలుగా డీఎస్సీ జాడలేదు.. మేం అధికారంలోకి రాగానే 11000 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం, మరో 6000 పోస్టులతో మరో డీఎస్సీ నిర్వహిస్తున్నామని తెలిపారు. 65 ఐటిఐ లను అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలుగా మార్చామని తెలిపారు.

## వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి..



-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్ లో ఎస్టీఆర్ ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2 వేలమంది సిబ్బందితో తెలంగాణ ఎస్టీఆర్ ఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అధునాతన పరికరాలు, కొత్త ఫైరింజన్లు కొనుగోలు చేశామని అన్నారు. ఎస్టీఆర్ ఫ్ వాహనాలు, బోట్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చూడాలని సూచించారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యను మానవీయ కోణంలో చూడాలన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమిస్తున్నామని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 14 వేలమంది హోంగార్డులు ఉన్నారని గుర్తుచేశారు. హోంగార్డులకు రోజుకు రూ.1000 వేతనం ఇస్తామని మాటిచ్చారు. హోంగార్డుల వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.200 చేస్తామన్నారు. మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేస్తామని అన్నారు. హోంగార్డులకు మెరుగైన వైద్య సాయం అందజేస్తామన్నారు. పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. యంగ్ఇండియా పోలీస్ స్కూలుకు 50 ఎకరాలు ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.


# సంబరాలు ఓ వైపు... ఆందోళనలు మరో వైపు



**కరీంనగర :** పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఓ వైపు ప్రజా విజయోత్సవాలతో సంబురాల జోష్‌లో కాంగ్రెస్ ఉంటే..ప్రజా సమస్యల మీద పోరు కొనసాగుతూనే ఉంటుందంటోంది బీఆర్ఎస్. సీఎ రేవంత్‌రెడ్డి ఓవైపు అరెస్టులు అంటూ రెచ్చగొడుతూనే ఇంకోవైపు ప్రవచనాలు చెప్తున్నారంటూ ఫైర్ అవుతోంది గులాబీదళం. ఉప్పు, నిప్పు అన్నట్లుగా కొనసాగుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం..సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌తో మరింత రంజుగా మారుతోంది. ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనాలంటూ కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలకు ఆహ్వానిస్తున్నారు సీఎం రేవంత్. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలని కూడా ఇన్వైట్ చేస్తామంటున్నారు. ఇక్కడే రేవంత్ రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను బ్లేమ్ చేసే ప్రయత్నం స్టార్ట్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్ష నాయకుడుగా కేసీఆర్ అసెంబ్లీకి రారు.. ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు రేవంత్. సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామంటున్నారు. పెద్దరికాన్ని నిలబెట్టుకోండి.. ప్రతిదీ అడ్డుకోవడం సరికాదంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు.ఏకంగా తమిళనాడు మాదిరి.. మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదామంటూ పిలుపునిస్తున్నారు సీఎం రేవంత్. ఇదే సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడం..ఆయనను కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును కూడా అదుపులోకి తీసుకోవడం కొత్త చర్చకు దారి తీస్తోంది. సీఎం తీరు మీద బీఆర్ఎస్ ఫైర్ అవుతోంది. గురుకుల హాస్టళ్లలో పిల్లలకు సరిగ్గా తిండి పెట్టకుండా..రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా..ఏం నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలో ఆలోచించుకుండా బ్లేమ్ గేమ్ పాలిటిక్స్ ఏంటో అర్థం కావడం లేదంటోంది అపోజిషన్. సీఎం తప్పులన్ని తనదిక్కు పెట్టుకుని తమను కార్నర్ చేస్తున్నారంటూ ఫైర్ అవుతోంది. ఎన్ని కేసులు పెట్టినా..అక్రమ అరెస్టులు చేసినా తమ పోరాటం కంటిన్యూ అవుతూనే ఉంటుందంటోంది బీఆర్ఎస్.మాట్లాడితే కేసీఆర్ సభకు రావాలంటున్న రేవంత్..నిన్న మొన్నటి వరకు పబ్లిక్ మీటింగ్‌లలో మాట్లాడిన తీరును గుర్తుకు తెచ్చుకోవాలం టోంది బీఆర్ఎస్. బాధ్యతాయుతమైన సీఎం స్థాయిలో ఉండి అడ్డగోలుగా మాట్లాడటమే కాకుండా ఇప్పుడు ఏం తెల్వనట్లుగా అపోజిషన్ రోల్ పోషించాలి..సూచనలు ఇవ్వాలని నీతులు చెప్తున్నారని మండిపడుతోంది గులాబీ దళం. రేవంత్ ఇప్పటికీ ప్రతిపక్ష నాయకుడిగానే మాట్లాడుతున్నారని..అసలు సీఎం హోదాకు తగ్గట్లుగానే వ్యవహరించడం లేదంటోంది. బహిరంగ సభల్లో రేవంత్ ఏం మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని.. అందుకే ఇప్పుడు కొంత రాగం అందుకున్నారని విమర్శిస్తోంది బీఆర్ఎస్.ప్రతిపక్ష పాత్ర పోషించాలని రేవంత్ సూచించడం విడ్డూరంగా ఉందంటోంది బీఆర్ఎస్. మూసీ నుంచి లగచర్ల వరకు..విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనల నుంచి రైతు సమస్యల వరకు తాము ప్రజల తరపును పోరాడుతూ ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామంటోంది గులాబీ పార్టీ. ఏ విషయంలో మీరు సలహాలు కోరితే ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వంగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని..దానికి తమను బద్నాం చేయడం ఎందుకంటోంది బీఆర్ఎస్. సమస్య ఎక్కడ ఉంటే తాము అక్కడ ఉంటున్నామని.. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రేవంత్..వాయిస్ మార్చేశారని మండిపడుతోంది బీఆర్ఎస్.డిసెంబర్ 9వరకు ప్రజా విజయోత్సవాలు జరగనున్నాయి. అదే రోజు సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంది. వీటికి బీఆర్ఎస్ నేతలను ఇన్వైట్ చేస్తామంటున్నారు రేవంత్. మరి కేసీఆర్‌తో సహా గులాబీ నేతలు..ప్రజా విజయోత్సవాలకు వెళ్తారా..లేక ఇలాగే పోరుబాటను కంటిన్యూ చేస్తారా అన్నది చూడాలి.

తెలంగాణ సేన
శనివారం, 07 డిసెంబర్, 2024

# వడ్డీ రేట్లు యధాతథం..
# రెపోరేటు 6.50 శాతం




ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమీక్ష నిర్వహించింది. కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పూ చేయని ఆర్?బీఐ, రెపోరేటు 6.50 శాతంగా కొనసాగిస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. జ== – 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది.




## ట్రూజోన్ సోలార్ ప్రచారకర్తగా మహేష్‌బాబు

పునరుత్పాదక ఇంధన రంగంలో 10 ఏళ్లుగా వ్యాపారాలు కలిగిన సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రయివేటు లిమిటెడ్ కొత్తగా ట్రూజోన్ సోలార్ బ్రాండ్‌ను ఆవిష్కరించింది. దీనికి హీరో మహేష్‌బాబును బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ భవాని సురేష్ తెలిపారు. గురువారం ఈ కొత్త బ్రాండ్‌ను హైదరాబాద్‌లో ఐఆర్‌సిఎస్ తెలంగాణ ఛైర్మన్ అజరు మిశ్రాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవని సురేష్ మాట్లాడుతూ.. ట్రూజోన్ సోలార్ బ్రాండ్‌తో సోలార్ రంగంలో భారీగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం ఏడు రాష్ట్రాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్నామన్నారు. మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో 36 డీలర్‌షిప్‌లను కలిగి ఉన్నామన్నారు. మూడు నెలల్లో తెలంగాణలో 60కి, ఆంధ్రప్రదేశ్‌లో 100 డీలర్‌షిప్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రంగంలోని విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. 2025 నాటికి దేశంలో అగ్రశ్రేణీ సోలార్ కంపెనీల్లో ఒక్కటిగా నిలువాలని నిర్దేశించుకున్నామన్నారు.

# వస్త్ర పరిశ్రమలకు గడ్డుకాలమే..!

కేంద్ర ప్రభుత్వ చర్యలు వస్త్ర పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోన్నాయి. రెడీమేడ్ గార్మెంట్స్‌పై పన్ను రేట్లను పెంచాలని ఇటీవల జిఎస్‌టికి సంబంధించిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జిఒఎం)లో కీలక ప్రతిపాదన చేశారు. అదే జరిగితే ముఖ్యంగా ఈ రంగంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) గడ్డుకాలాన్ని ఎదుర్కోవాల్సి రావొచ్చని ది క్లాతింగ్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఎఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. జిఒఎం నూతన ప్రతిపాదనల్లో రూ.1500 లోపు వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి అమల్లో ఉంటుంది. అయితే రూ.1500 నుంచి రూ.10000 వస్త్రాలపై 18 శాతం జిఎస్‌టి, రూ.10వేల పైబడిన దుస్తులపై 28 శాతం పన్నులను వసూలు చేయాలని ప్రతిపాదించింది. ఈ అధిక పన్ను రేట్ల విధానం తమ పరిశ్రమను దెబ్బతీయనుందని సిఎంఎఐ ఆందోళన వ్యక్తం చేసింది. అధిక ధరలు తయారీ, డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయని తెలిపింది. పన్ను రేట్ల పెంపునతో సంఘటిత రిటైల్ రంగానికి ప్రమాదమేనని పేర్కొంది. ఈ మార్పు అక్రమ వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చునుందని హెచ్చరించింది. "ఇప్పటికే



టెక్స్‌టైల్ పరిశ్రమ ఒత్తిడిని ఎదుర్కొంటుంది. నూతన పన్ను ప్రతిపాదన ఒక లక్ష ఉద్యోగాలను కోల్పోయేలా చేయనుంది. స్పిన్నింగ్, నేత, వస్త్రాల తయారీ, ఎస్ఎంఇ సంస్థల ఆదాయాలు మరింత హరించనున్నాయి. దీంతో లాభదాయకతపై ప్రభావం పడనుంది. పన్నుల పెంపు ముఖ్యంగా జీవనోపాధికి ముప్పు కలిగించనుంది." అని సిఎంఎఐ తన ప్రకటనలో పేర్కొంది. "ఈ రంగం ప్రస్తుతం 20 లక్షల మంది నేత కార్మికులకు ఉపాధిని కల్పిస్తుంది. భారత సాంస్కృతిక వారసత్వంలో చేనేత రంగం పాత్ర కీలకంగా ఉంది. సంఘటిత రంగంలో 12 లక్షల మంది, సంబంధిత రంగంలో 20 లక్షల మంది పని చేస్తున్నారు. ఈ వర్గాల ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడనుంది. పన్ను రేట్ల పెంపు అధిక ద్రవ్యోల్బణానికి దారి తీయనుంది. హెచ్చు ధరలతో వినియోగం మందగించడం ద్వారా.. వచ్చే పండగ సీజన్‌లో అమ్మకాలు పడిపోనున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థకూ మంచిది కాదు." అని సిఎంఎఐ పేర్కొంది. "జిఒఎం ప్రతిపాదిత జిఎస్‌టి రేట్ల సవరణలు మొత్తం దుస్తుల పరిశ్రమకు భారీ ముప్పును కలిగించనున్నాయి. ఈ రంగం ఇప్పటికే వినియోగదారుల డిమాండ్ తగ్గుదలను, లాభాల క్షీణత, వర్కింగ్ క్యాపిటల్ సమస్యల వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. రూ.1000 నుంచి రూ.1500 మధ్య కొనుగోళ్లు చేసే బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజలకు 5 శాతం పన్ను రేటు మద్దతుగా ఉంది.

ల హెచ్చు పన్ను రేట్లు మిగితా వర్గాల వినిమయాన్ని దెబ్బతీయనుంది. ఇది తమ రంగంలోని ఎంఎస్ఎంఇ మూతకు దారి తీయనుంది. ఉపాధి, ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోశిస్తున్న పరిశ్రమను అస్థిరపర్చనుంది. వస్త్ర పరిశ్రమపై ప్రస్తుతం అమలు చేస్తున్న ఒకే పన్ను రేటు 5 శాతం ఆచరణాత్మక పరిష్కారం." అని సిఎంఎఐ ప్రెసిడెంట్ సంతోష్ కటారియా పేర్కొన్నారు.

పన్ను పెంపు ప్రతిపాదనలు, తదుపరి నిర్ణయాలపై పరిశ్రమ వర్గాలతో చర్చించాలని సిఎంఎఐ చీఫ్ మెంటర్ రాహుల్ మెహత కోరారు.

# మళ్లీ పెరిగిన పసిడి, వెండి రేట్లు

ఏడాది చివరి నెలకు వచ్చేశాం.. చివరి త్రైమాసికంలో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటూ అస్థిరంగా కొనసాగుతున్నాయి. ట్రంప్ అమెరిక అధ్యక్షుడిగా ఎంపిక అయ్యాక డాలర్ బలపడుతోంది. దీంతో దేశీయంగా బంగారం,వెండి ధరలు కొంత మేర దిగి వచ్చాయి. అయితే పెళ్ళిళ్ళ సీజన్ మొదలు కావడంతో నగలకు డిమాండ్ నెలకొంది. దీంతో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్ళీ ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. దీంతో పసిడి ప్రియులు నగల కొనుగోలుకి ఆసక్తిని చూపించారు. అయితే గత మూడు రోజులుగా దేశీయంగా తగ్గిన బంగారం, వెండి ధరలకు కళ్ళెం పడింది. ఈ రోజు పసిడి , వెండి ధరలు మళ్ళీ పెరిగాయి. పెట్టుబడుదరులతో పాటు సామాన్యులు కూడా కొనుగోళ్ళపై ఆసక్తిని చూపిస్తుండడంతో మళ్ళీ పసిడి ధరలకు రెక్కలు వచ్చాయి. అదే బాటలో వెండి కూడా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు(డిసెంబర్ 6 వ తేదీ శుక్రవారం) తెలుగురాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయెూ తెలుసుకుందాం.. గత కొన్ని రోజులు దేశీయంగా తగ్గిన గోల్డ్, సిల్వర్ ధరలకు ఈ రోజు బ్రేక్ పడింది. ఈ రోజు ఉదయం బులియన్ మార్కెట్‌లో బంగారం ధర మళ్లీ పెరిగింది. శుక్రవారం ఉదయం నాటికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 130 పెరిగింది. దీంతో ఈ రోజు రూ.77,900లకు చేరుకుంది. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.77,900లుగా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,410లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగారాలైన విజయవాడ, విశాఖ పట్నం, వరంగల్, పొద్దుటూరు వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. దేశ రాజధాని హస్తినలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 71,560లుగా కొనసాగుతోంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78, 050లకు చేరుకుంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410లుగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,7900లకు చేరుకుంది.చెన్నై లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.7,1410 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790లకు చేరుకుంది. బెంగళూరు 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790 0 లుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధర కూడా స్వల్పంగా నమోదు అయింది. వెండి ధర కిలోకు ఏకంగా రూ. 1200 పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో ఈ రోజు కిలో వెండి ధర మళ్ళీ రూ. 101,100 లకు చేరుకుంది. అయితే దేశ రాజధాని డిల్లీలో కిలో వెండి ధర రూ. 92,100లుగా కొనసాగుతోంది. అయితే బంగారం, వెండి ధరలు ఈ రోజు మళ్ళీ పుంజుకోవడానికి కారణం పెళ్ళిళ్ళ సీజన్.. స్థానిక నగల దుకాణంలో ఉన్న డిమాండ్ అని తెలుస్తోంది.






# యూపీఐ పేమెంట్లు చేస్తున్నారా..?

దేశంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగాయి. ప్రతి ఒక్కరూ ఈ నగదు రహిత విధానానికి అలవాటు పడ్డారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)ను ఉపయోగించి స్మార్ట్ ఫోన్ ద్వారా డబ్బులను చాలా సులభంగా చెల్లించవచ్చు. రోడ్డు పక్కనే ఉండే చిన్న దుకాణాల నుంచి ఫైవ్ స్టార్ హెూటళ్ల వరకూ యూపీఐ చెల్లింపులను అనుమతి ఉంది. యూపీఐ ద్వారా చిల్లర ఇబ్బందులు లేకుండా సురక్షితంగా డబ్బులను పంపుకోవచ్చు. అయితే ఇదే సమయంలో యూపీఐ లావాదేవీలలో మోసాలు కూడా పెరిగిపోయాయి. వాటి నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 2016లో యూపీఐ లావాదేవీలు మొదలయ్యాయి. ప్రారంభంలో నామమాత్రంగానే ఉన్నా, ఆ తర్వాత కాలంలో విపరీతంగా పెరిగాయి. కాల క్రమీణా పెరుగుతూ 2024-25 నాటికి 34.5 శాతానికి పెరిగి, 90.7 లక్షల నుంచి 1.22 లక్షల కోట్లకు చేరుకున్నాయి. యూపీఐ ద్వారా లావాదేవీలు చాలా సులభంగా చేసే వీలు ఉండడంతో ఎక్కువ మంది వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో 2024 మొదటి అర్ధభాగంలో రూ.485 కోట్ల విలువైన 6.32 లక్షల యూపీఐ చెల్లింపు మోసాల కేసులు నమోదయ్యాయి. దాని ముందు ఏడాది 13.42 లక్షల కేసులు వెలుగులోకి వచ్చాయి. పెరుగుతున్న మోసాలను అదుపు చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పలు రకాల భద్రతా చర్యలు చేపడుతోంది. అయినా వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించాలంటే ప్రజలకు అవగాహన పెంచుకోవాలి.

డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలి. ముఖ్యంగా యూపీఐ విధానంలో డబ్బులను స్వీకరించడానికి మీరు ఎలాంటి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయనవసరం లేదు. యూపీఐ పిన్ కూడా నమోదు చేయకూడదు. డబ్బులు పంపించే వ్యక్తికి మీ ఫోన్ నంబర్ పంపిస్తే సరిపోతుంది.

## అంతా హిందీమయం చేయొద్దు!
# ప్రజలపై బలవంతంగా రుద్దొద్దు



న్యూఢిల్లీ: కేవలం హిందీ పదాలతోనే కొత్త బిల్లులు తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం, హిందీని బలవంతంగా ప్రజలపై రుద్దుతోందని రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం ఆందోళన వ్యక్తం చేశాయి. భారతీయ వాయుయాన్ విధేయక్, 2024 బిల్లును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రవేశపెట్టారు. 90ఏళ్ల నాటి విమానాల చట్టాన్ని రద్దు చేసి ఆ స్థానంలో ఈ బిల్లును తీసుకు వచ్చారు. వాణిజ్యం చేసుకోవడాన్ని మరింత సులభతరం చేయడం, పౌర విమానయాన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకోవడం ఈ బిల్లు ముఖ్యోద్దేశంగా వుంది. వెంటనే ఈ బిల్లు పేరును మార్చాలని డిఎంకె ఎంపి కనిమొళి కోరారు. హిందీ మాట్లాడని ప్రజలపై హిందీ బలవంతంగా రుద్దాలని చూడవద్దని అన్నారు.

హిందీ, సంస్కృతంల్లో బిల్లులకు పేర్లు పెట్టవద్దని కేంద్రానికి సూచించారు. టిఎంసి ఎంపి సాగరిక ఘోష్ మాట్లాడుతూ ఇన్ని చట్టాలకు హిందీ పేర్లు ఎందుకు పెడుతున్నారు? ఇది హిందీని బలవంతంగా రుద్దడమే. వైవిధ్యత, సమాఖ్య సూత్రాలను గౌరవించడం కోసం ప్రజలు తీర్పు నిచ్చారని, కానీ ప్రభుత్వం మాత్రం చట్టాలను హిందీమయం చేయడానికి పాల్పడుతోందని విమర్శించారు.

బిల్లు పేరు విషయంలో పునరాలోచన చేయాలని వైఎస్ఆర్‌సిపి సభ్యుడు ఎస్.నిరంజన్‌రెడ్డి సూచించారు. బిల్లును ఇంగ్లీషులో తీసుకువస్తూ, శీర్షిక హిందీలో వుండరాదన్నారు. ఇది ఆర్టికల్ 348(1బి) కింద రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దేశంలో 56శాతం జనాభాకు హిందీ మాతృభాష కాదని అన్నారు. వారి తరపున తాను మాట్లాడుతున్నానని చెప్పారు. సిపిఐ సభ్యులు పి.సంతోష్ కుమార్ కూడా బిల్లు టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని విమర్శించారు. బిల్లు సమగ్రంగా లేదని, బిల్లు శీర్షికను సవరించాలని డిమాండ్ చేశారు. బిజెపి సభ్యుడు ఘనశ్యామ తివారీ మాట్లాడుతూ ఈ బిల్లును తెలుగు వారైన మంత్రి ప్రవేశపెట్టిన బిల్లేనని చెప్పింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారమే ఈ చర్య తీసుకున్నామన్నారు. ఏ భాషలోనైనా పేరు వచ్చిందంటే ఆ భాషను రుద్దే ప్రయత్నం కాదన్నారు.

## కాలిఫోర్నియాలో భారీ భూకంపం

కాలిఫోర్నియా : అమెరికాలోని కాలిఫోర్నియా తీర ప్రాంతంలో అమెరికా కాలమానం ప్రకారం.. గురువారం ఉదయం 10.44 గంటలకు భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై ఏడుగా నమోదైంది. ఫెర్నడెల్ పట్టణంలో భూకంప కేంద్రం నమోదయినట్లు అమెరికా జియోగ్రఫికల్ సర్వే విభాగం వెల్లడించింది. భారీ భూకంపం రావడంతో అమెరికా సునామీ కేంద్రం ముందస్తు చర్యగా సునామీ హెచ్చరికలు జారీ చేసింది. భూకంప ప్రభావంతో పెట్రోలియా, స్కొటియా, కాబ్ తదితర ప్రాంతాల్లో శక్తిమంతమైన ప్రకంపనలు నమోదయ్యాయి. అయితే దీని ప్రభావంతో ఏర్పడిన ప్రాణ, ఆస్తి నష్టాల సమాచారం తెలియాల్సి ఉంది. ఉత్తర దిశలో వచ్చిన భూ ప్రకంపనలు దక్షిణ ప్రాంతంలోని శాన్‌ఫ్రాన్సిస్కో వరకు వచ్చాయంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు.

భూకంపం వల్ల భవనాల్లోని ప్రజలు ఆందోళనతో భయభ్రాంతులకు లోనయ్యారు. భూకంపం ఆగిన తర్వాత కూడా అనంతర ప్రకంపనలు వచ్చాయి.

# బంగ్లాదేశ్‌లో త్వరగా ఎన్నికలు నిర్వహించాలి

బంగ్లాదేశ్‌లో త్వరగా ఎన్నికలు నిర్వహించాలిందిగా పలు రాజకీయ పార్టీలు ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్‌ను కోరాయి. ముఖ్య సలహాదారుతో ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశమై తాజా పరిస్థితిపై చర్చించారు. దేశంపై జరుగుతున్న దురాక్రమణను ఏ రీతిన ఎదుర్కోవాలనే అంశంపై యూనస్ రాజకీయ పార్టీల నుండి సలహాలు, సూచనలు కోరారు. అగర్తలాలో బంగ్లాదేశ్ అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన నేపథ్యంలో బంగ్లాదేశ్-భారత్ సంబంధాల తీరుతెన్నులను నిర్ణయించేందుకు అనుసరించే వ్యూహంపై రాజకీయ పార్టీల నుండి సూచనలు కోరేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశానికి అవామీ లీగ్, దాని మిత్రపక్షాలు హాజరు కాలేదు. ఎన్నికల తేదీని ప్రకటిస్తే ప్రజల్లో ఒక రకమైన ఉత్సాహం తలెత్తుతుందని, ఆ ఉత్సాహం దేశానికి ఉ



పకరిస్తుందని అందుకే ఈ సమావేశం ప్రధాన ఎజెండా కానప్పటికీ దీనిపై చర్చించామని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) స్థాయి సంఘం సభ్యుడు అమీర్ ఖుస్రూ చౌదరి తెలిపారు. యూనస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంత విస్తృత స్థాయిలో రాజకీయ సమావేశం జరగడం ఇదే ప్రథమం. ఎన్నికలకు ముందుగా పరిస్థితులు ఒక కొలిక్కి వచ్చేందుకు రాజకీయ పార్టీలతో చర్చలు జరుపుతానని యూనస్ హామీ ఇచ్చారు. అయితే భవిష్యత్ ఎన్నికల్లో అవామీ లీగ్, దాని మిత్రపక్షాలను చేర్చుకుంటారో లేదో స్పష్టత రాలేదు.

# యూన్‌పై అభిశంసన



సియోల్ : దేశంలో సైనిక పాలన విధించేందుకు యత్నించి భంగపడిన అధ్యక్షుడు యూన్ సుక్ యేల్‌పై ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై చర్చ అనంతరం శనివారం ఓటింగ్ జరుగుతుంది. కొరియా రాజ్యాంగ నిబంధనల ప్రకారం అభిశంసన తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 72గంటల్లోగా దానిపై ఓటింగ్ జరగాలి. లేకుంటే ఆ తీర్మానం రద్దయినట్లు పరిగణిస్తారు. అప్పుడు మళ్లీ తీర్మానం తేవాల్సి వుంటుంది. పాలక కన్జర్వేటివ్ పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) నేత హన్ డాంగ్ హూన్ మాత్రం ఈ అభిశంసన ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల రాజకీయ అస్థిరత నెలకొంటుందని వాదిస్తున్నారు. దక్షిణ కొరియాలో ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ అధ్యక్షునిపై అభిశంసన తీర్మాన ప్రక్రియ చేపట్టారు. మరోవైపు అధ్యక్షుడు యూన్ సుక్ యేల్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఆయన రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అధ్యక్షుడు రాజీనామా చేయకుంటే దేశ వ్యాపిత సమ్మెకు వెళ్తామని కొరియన్ కార్మిక సంఘాల సమాఖ్య (కెసిటియు) హెచ్చరించింది. రాజకీయ పార్టీలు, పౌర సమాజం వరుసగా రెండో రోజు కూడా నిరసనలతో హోరెత్తించాయి.

## ఖాళీలు భర్తీ చేయండి
# రెండు వారాల్లో నివేదికలివ్వండి



న్యూఢిల్లీ : కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్రాల సమాచార కమిషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. గత నెల 11న అందజేసిన నివేదిక ప్రకారం కేంద్ర సమాచార కమిషన్‌లో ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రస్తుతం కేవలం ముగ్గురు సమాచార కమిషనర్లు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక అందజేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ ఛహర్‌ను న్యాయస్థానం ఆదేశించింది. కేంద్ర సమాచార కమిషన్, పలు రాష్ట్ర సమాచార కమిషనర్లలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై సమాచార హక్కు కార్యకర్త సహా పలువురు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను పురస్కరించుకొని సుప్రీం బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్రలో ఏడు, కర్నాటకలో ఎనిమిది, ఛత్తీస్‌గఢ్‌లో రెండు, బీహార్‌లో ఒకటి, పశ్చిమ బెంగాల్‌లో నాలుగు, ఒడిషాలో ఐదు, తమిళనాడు సమాచార కమిషన్‌లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని న్యాయస్థానం గుర్తించింది. జారండ్, తెలంగాణ, త్రిపుర రాష్ట్రాల సమాచార కమిషన్లు గత కొన్ని సంవత్సరాలుగా ఉనికిలోనే లేవని, ఆయా రాష్ట్రాల్లో తాజా నియామకాలు జరగడం లేదని తెలిపింది. గత సంవత్సరం నవంబరులో జారీ చేసిన ఆదేశాల్లో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించానని గుర్తు చేసింది. రాష్ట్రాలు కూడా రెండు వారాల్లో నివేదికలు అందజేయాలని, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కాలపరిమితిని వివరించాలని ఆదేశించింది. 'ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని రాష్ట్రాలు కూడా తెలియజేయాల్సి ఉంటుంది. రెండు వారాల్లో దీనిపై నివేదికలు అందజేయాలి' అని న్యాయస్థానం పేర్కొంది. పిటిషనర్ల తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సమాచారం అందజేయడంతో న్యాయస్థానం ఈ ఆదేశాలను వెలువరించింది.

తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. సమాచార కమిషన్లలో ఖాళీలను భర్తీ చేయకపోవడమంటే సమాచార హక్కు చట్టం ఉద్దేశాన్ని నీరుకార్చడమేనని సుప్రీంకోర్టు గతంలో వ్యాఖ్యానించింది.

# ఫ్రాన్స్ ప్రధానిపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



పారిస్ : ప్రతిపాదిత బడ్జెట్‌పై తలెత్తిన వివాదాల నేపథ్యంలో ప్రధాని మైఖేల్ బార్నియర్‌ను పదవీచ్యుతుడిని చేసేందుకు మితవాద, వామపక్ష పార్లమెంట్ సభ్యులు బుధవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. తీర్మానం గెలుపొందడానికి 288 ఓట్లు అవసరం కాగా, 331 ఓట్లతో పార్లమెంట్ ఆ తీర్మానాన్ని ఆమోదించింది. 1962 తర్వాత ప్రధానిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడం ఇదే మొదటిసారి. ఫ్రాన్స్ పార్లమెంట్‌లోని దిగువ సభ అయిన నేషనల్ అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లేదు. ప్రధానంగా మూడు కూటములు వున్నాయి. అవి అధ్యక్షుడు మాక్రాన్‌కు చెందిన మధ్యేమార్గ పక్షాలు, వామపక్ష భావజాలంతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్, మితవాద నేషనల్ ర్యాలీ.

ప్రజల అవసరాలను తీర్చకుండా పొదుపు చర్యల పేరుతో రుద్దుతున్నారని వారు విమర్శిస్తున్నారు. బార్నియర్‌ను సెప్టెంబరులోనే మాక్రాన్ ప్రధానిగా నియమించారు.

## వాయనాడ్ బాధితుల పట్ల
# కేంద్రం సవతి తల్లి ప్రేమ!

తిరువనంతపురం: వాయనాడ్ బాధితుల పునరావాసానికి తగినంత కేంద్ర సాయాన్ని అందచేయాలని పదే పదే అభ్యర్థిస్తున్నా కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి వైఖరి ప్రదర్శించడంపై కేరళ ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. తిరువనం తపురంలోని రాజ్‌భవన్ వద్ద, వివిధ జిల్లాల ప్రధాన కార్యాలయాల వద్ద వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. రాజ్‌భవన్ వద్ద జరిగిన ఆందోళనలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, మహిళలతో సహా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ నిరసన తెలియచేశారు.

కలపట్టాలో కూడా బాధితులు తమ నిరసనను తెలియచేశారు. కొండచరియలు కూలి పెను విషాదం సంభవించిన నేపథ్యంలో కేంద్రం సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పదే పదే కోరుతునే వుంది. పైగా, ఆనాటి సహాయక చర్యల్లో పాలు పంచుకున్న విమానాలకు అయిన బిల్లు రూ.153,47కోట్లను ఎస్‌డిఆర్‌ఎఫ్ నుండి



కేంద్ర ప్రభుత్వం లాక్కుంది.

కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన ఈ తీరు పట్ల కూడా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్ మార్చ్‌ను ప్రారంభిస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.గోవిందన్ ప్రసంగించారు. రాజ్యాం గపరమైన బాధ్యత లను నిర్వర్తించాల్సిందిగా పదే పదే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించు కోవడం లేదన్నారు. దేశంలోనే ఇటువంటి కొండచరియలు విరిగిపడిన విపత్తుల్లో ఇది చాలా పెద్దదని, ఇప్పటికే ఈ విషాదం చోటు చేసుకుని నాలుగు నెలలు గడిచిపోయాయని, అయినా బాధితులకు ఆర్థిక సాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తీవ్ర స్థాయిలో విధ్వంసం చోటు చేసుకుంటే ఏవో కొన్ని వార్డులు కొట్టుకుపోయాయంటూ ఈ విపత్తునే అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ విషాదం నుండి బతికి బయటపడిన 2వేల కుటుంబాలకు పునరావాసం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. వారికి మెరుగైన భవితవ్యం కల్పించేలా సమరగ పునరావాస ప్రణాళిక రూపొందుతోందన్నారు. ఇందుకోసం రూ.2వేల కోట్లు సాయం అందించాలని రాష్ట్రం కోరుతోందని, ఇందుకు సంబంధించి సవివరంగా మెమోరాండం కూడా అందచేశామని చెప్పారు.

# నమీబియా తొలి మహిళా అధ్యక్షురాలిగా నదైత్వా



విండ్‌హక్ : నమీబియాకు తొలిసారిగా ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. గత వారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలిగా వున్న నెతుంబో నంది నదైత్వా విజయం సాధించారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో ఆమె తొలిసారిగా అధ్యక్ష పీఠం అధిష్టించబోతున్న మహిళ కానున్నారు. సాంకేతిక లోపాలు, ఇతర ఇబ్బందుల వల్ల పోలింగ్‌కు తీవ్ర అంతరాయమేర్పడింది. దీంతో పోలింగ్ వ్యవధిని మూడు రోజులకు పెంచారు. నంది నదైత్వాకు 57శాతం ఓట్లు రాగా, ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థికి 25.5శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. సౌత్ వెస్ట్ ఆఫ్రికన్ పీపుల్స్ ఆర్గనైజేషన్ పార్లమెంట్‌లో మెజారిటీని నిలబెట్టుకుంది. స్వల్ప మెజారిటీనే అయినా 34ఏళ్ళుగా కొనసాగిస్తున్న అధికారాన్ని పదిలపరుచుకుంది. 1990లో దక్షిణాఫ్రికా నుండి నమీబియా స్వాతంత్ర్యం పొందింది. ఎన్నికల ఫలితాలపై నంది నద్వైతా మాట్లాడుతూ, శాంతి, సుస్థిరతలు, యువత ఉపాధికోసం ప్రజలు ఈ ఓటు వేశారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఏం చెప్పామో అవి అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ద్వైవార్షిక ప్రవేశాలకు స్పందన నామమాత్రమే

న్యూఢిల్లీ : ఉన్నత విద్యాసంస్థల్లో ద్వైవార్షిక ప్రవేశాలకు సంబంధించి యూజీసీ ప్రవేశపెట్టిన పథకానికి స్పందన నామమాత్రంగానే ఉంటోంది. దేశంలో మొత్తం 48 సెంట్రల్ యూనివర్సిటీలు ఉండగా వాటిలో కేవలం ఆరు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. సాంకేతిక-యేతర కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలు, కళాశాలలు ఏడాదికి రెండుసార్లు.. తొలుత జూలై-ఆగస్ట్, పిదప జనవరి-ఫిబ్రవరిలో విద్యార్థులను చేర్చుకునేందుకు అనుమతించే ప్రతిపాదనకు యూజీసీ మేలో ఆమోదం తెలిపింది. ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేటును (జిఇఆర్) పెంచడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని అనేక విశ్వవిద్యాలయాలు సంవత్సరానికి రెండుసార్లు విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. ద్వైవార్షిక ప్రవేశాలు ప్రారంభించడానికి ముందు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఉన్నత విద్యాసంస్థలకు యూజీసీ సూచించింది. కాగా ద్వైవార్షిక ప్రవేశాల పథకాన్ని ఎన్ని కేంద్రీయ యూనివర్సిటీలు, విద్యా సంస్థలు అమలు చేస్తున్నాయని ఎండీఎంకే సభ్యుడు వైగో బుధవారం రాజ్యసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ స్పందిస్తూ సంవత్సరానికి రెండుసార్లు విద్యార్థులను చేర్చుకునే విషయంలో నిర్ణయం తీసుకోవాల్సింది ఉన్నత విద్యా సంస్థలేనని తెలిపారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మన్మోహన్

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న మన్మోహన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆయనతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు ఇతర సిట్టింగ్ జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టులో ఈ వేడుక జరిగింది. జస్టిస్ మన్మోహన్ ప్రమాణస్వీకారంతో.. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరింది. 1962 , డిసెంబర్ 17 జన్మించిన జస్టిస్ మన్మోహన్ 1987లో ఢిల్లీ క్యాంపస్ లా సెంటర్ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. అదే ఏడాది సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2003లో సీనియర్ న్యాయవాదిగా నియమితులైన ఆయన 2008లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2009లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2023లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, 2024లో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మన్మోహన్‌ను అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేసిన సంగతి తెలిసిందే.

డిసెంబర్ 3న కేంద్రం ఆ సిఫారసును ఆమోదించింది.

# మైనారిటీల రక్షణలో విఫలమైన యూనస్ ప్రభుత్వం

హిందువులు సహా మైనారిటీల రక్షణలో యూనస్ ప్రభుత్వం విఫలమైందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఆమె బంగ్లాదేశ్ నుండి పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మొదటిసారి వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. 1975లో తమ తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్‌ను హత్య చేసినట్లే తనను మరియు తన సోదరి షేక్ రెహానాను హత్య చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యూనస్‌ది అధికార వ్యామోహం అని, బంగ్లాదేశ్‌లోని ప్రార్థనా స్థలాలపై దాడి జరుగుతోందని, ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవడంలో తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తాను బంగ్లాదేశ్ ప్రధానిగా చివరి రోజు అధికారిక నివాసంలో ఉండగా పెద్దసంఖ్యలో నిరసనకారులు చుట్టుముట్టారు.



# అతిగా అరటిపండ్లు తింటున్నారా?

అరటిపండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ అతిగా తినడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు, మలబద్ధకంతో బాధపడేవారు అరటిపండును మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు ఏ ఆహారం తీసుకున్నా మితంగా తినడం మంచిది. అదే విధంగా శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు అరటిపండును కొంత మొత్తంలో తీసుకోవడం బెటర్. అలా కాకుండా కొందరు అరటిపండ్లను అదే పనిగా తింటూ ఉంటారు. అలా తినడం వల్ల కలిగే సమస్యలు ఏంటో తెలుసుకుందాం పదండి.

అరటిపండు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన పండు అయినప్పటికీ, రోజుకు 2 నుండి 3 అరటిపండ్లకు మించి తినడం మంచిది కాదు. అరటిపండ్లలో విటమిన్ బి6, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరానికి కావలసిన శక్తిని త్వరగా అందిస్తుంది. అరటిపండులోని పీచు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీన్ని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ఫైబర్ కంటెంట్ పెరుగుతుంది. దాంతో బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అరటిపండులోని చక్కెర పొట్ట కొవ్వును కూడా పెంచుతుంది. అరటిపండ్లలో అవసరమైన మొత్తంలో స్టార్చ్ ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య పెరుగుతుంది. అలాగే, అరటిపండ్లలో అధికంగా ఉండే టానిక్ యాసిడ్ జీర్ణక్రియ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజుకు 2 అరటిపండ్లకు మించి తినకూడదు. అరటిపండులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ప్రతిరోజూ ఎక్కువ అరటిపండ్లు తిన్నప్పటికీ ఈ చక్కెర కంటెంట్ రక్తంలో చక్కెరను పెంచుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ అరటిపండు తినడం మంచిది కాదు.

# ఇది పండుకాదు.. అమృతం..!



ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్ అని అంటున్నారు. నోని పండు..దీని గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. ఈ పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీనిని తొగరు పండు అని కూడా పిలుస్తారు. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. దీని ఔషధ గుణాలు, పోషక విలువలు మాత్రం లెక్కలెనన్నీ ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్ అని అంటున్నారు. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. నోని పండు ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల్లో కీళ్ల నొప్పులను తగ్గించడానికి నోని ఫ్రూట్ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఒకటి నుంచి రెండు గ్లాసుల నోని జ్యూస్ తాగటం వల్ల మంచి బెనిఫిట్స్ ఉన్నాయంటున్నారు నిపుణులు. దీనిలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. వాపును తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

# బొప్పాయి మంచిదే.. కానీ ?



బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నిరోధిస్తాయి. బొప్పాయి జీర్ణ సంబంధిత వ్యాధులకు దివ్యౌషధం అని చెబుతున్నప్పటికీ.. ఈ పండు అందరికీ మంచిది కాదంటున్నారు వైద్య నిపుణులు. బొప్పాయిలో ఎన్నో పోషకాలున్నాయి.. బొప్పాయిలో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉంటాయి . యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నిరోధిస్తాయి. అందుకే.. బొప్పాయి పండును ఇష్టపడని వారంటూ ఉండరు.. ఆరోగ్య నిపుణులు కూడా బొప్పాయిని రెగ్యులర్‌గా తినాలని సిఫార్సు చేస్తారు. బొప్పాయి జీర్ణ సంబంధిత వ్యాధులకు దివ్యౌషధం.. మలబద్ధకం, జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే బొప్పాయిని తీసుకోవడం చాలామంచిది. అయితే, బొప్పాయిని అధికంగా తీసుకుంటే, అది ప్రయోజనాలకు బదులుగా హాని కలిగిస్తుంది.. అదే సమయంలో, కొన్ని రకాల వ్యక్తులు లేదా వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు ఈ పండుకు దూరంగా ఉండాలి. బొప్పాయిలో ఫైబర్, విటమిన్ సి వంటి గొప్ప పోషకాలు ఉన్నప్పటికీ, ఈ పండు చాలా మందికి హానికరం.. ఎలాంటి వారు బొప్పాయి పండుకు దూరంగా ఉండాలో తెలుసుకోండి. కిడ్నీ స్టోన్ రోగులు: బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కాల్షియంతో కలిస్తే సమస్యలు వస్తాయి. కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు ఈ పండును తినకూడదు. ఈ రకమైన ఔషధం తీసుకునే వ్యక్తులు: మీరు బ్లడ్ థినర్ ఔషధం తీసుకుంటుంటే, పులియబెట్టిన బొప్పాయి మీకు హానికరం అని నిరూపించవచ్చు. గుండె జబ్బులతో బాధపడేవారు తరచూ ఈ మందు తీసుకుంటే రక్తప్రసరణలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అటువంటి రోగులు బొప్పాయిని తింటే, గాయం కారణంగా రక్తస్రావం సులభంగా ప్రారంభమవుతుంది. ఆస్తమా రోగులు: మీరు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే పాపాయి నుంచి దూరంగా ఉండండి. ఈ పండులో ఉండే ఎంజైమ్ ఆస్తమా రోగులకు హానికరం. గర్భిణీ స్త్రీలు: చాలా మంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు బొప్పాయిని అస్సలు తినకూడదు, ఎందుకంటే ఇది వారికి హానికరం. అలెర్జీలతో బాధపడుతున్న వ్యక్తులు: మీరు అలర్జీ వంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, బొప్పాయిని అస్సలు తినకండి. ఎందుకంటే అందులో ఉండే పాపైన్ మూలకం సమస్యను పెంచుతుంది. మీకు చర్మంలో దురద లేదా మంట రావొచ్చు..

# మానసిక ఆరోగ్యం కోసం యోగా




శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం బిజీ లైఫ్‌లో శరీరక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి, దీని కోసం రోజు వారీ దినచర్యలో సూర్య నమస్కారాన్ని చేర్చుకోవచ్చు. ఇలా చేయడం వల్ల శరీరంతో పాటు మనస్సుకు కూడా శాంతి లభిస్తుంది. రోజంతా శక్తితో పని చేయగలుగుతారు. శరీరం ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన, ఫిట్ బాడీ కోసం ఎక్కువ మంది యోగా, వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ప్రస్తతం బిజీ లైఫ్‌లో తమ కోసమే తమకు సమయాన్ని కేటాయించుకునే సమయం ఉండడం లేదు. అలాంటి పరిస్థితుల్లో గంటల కొద్దీ వర్కవుట్ చేయడానికి యోగా చేయడానికి సమయం ఉండడం లేదు. మీకు కూడా సమయం తక్కువగా ఉంటే ప్రతిరోజూ ఒక్క సూర్య నమస్కారం చేయడం ద్వారా మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవచ్చు. సూర్య నమస్కారం చేయడానికి కొంత సమయం పట్టినా

.. సూర్య నమస్కారం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. సూర్య నమస్కారం చేయడం చాలా సులభం. సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరంపై చాలా ప్రభావం చూపుతుంది. సూర్యుడు ప్రాణశక్తి, శక్తికి మూలం అని అందరికీ తెలుసు. అందువల్ల సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరంతో పాటు మనస్సు కూడా చాలా ప్రయోజనాలను పొందుతుంది. ఇప్పుడు ఈ ఆసనం చేయడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏమిటి? ఎలా చేస్తారు? ఈ రోజు తెలుసుకుందాం. 2022 సంవత్సరంలో నిర్వహించిన ఒక పరిశోధనలో ప్రతిరోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం వల్ల స్టామినా పెరుగుతుందని కనుగొనబడింది.

అలాగే ఉదయం సూర్య నమస్కారం చేస్తున్నప్పుడు శ్వాస పీల్చడం, వదలడం వల్ల శ్వాస తీసుకునే సామర్థ్యం పెరుగుతుంది. ఈ ఆసనం చేస్తున్నప్పుడు వెన్నెముకకు చాలా ప్రయోజనం కలిగించే భంగిమను ఎంచుకోవాలి. ఈ ఆసనం భుజాలు వంగి ఉన్నవారు చేయడం వలన వారు నిఠారుగా ఉంచడంలో సహాయపడుతుంది.

# గ్రీన్ టీ ఆరోగ్యానికే కాదు



గ్రీన్ టీ ఆరోగ్యానికి మేలు చేస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉండడంతో పాటు మరెన్నో లాభాలు ఉన్నాయి. అయితే ఆరోగ్యానికి కాదు, అందానికి కూడా గ్రీన్ టీ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల గ్రీన్ టీ తీసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఆరోగ్యంపై పెరిగిన అవగాహన నేపథ్యంలో చాలా మంది రెగ్యులర్ టీకి బదులుగా గ్రీన్ టీని తీసుకుంటున్నారు. గ్రీన్‌టీలోని యాంటీ యాక్సిడెంట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే గ్రీన్ టీ తాగిన తర్వాత ఆ బ్యాగ్‌లను పడేస్తుంటాం. కానీ వాటిని సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీ బ్యాగులు అందానికి ఎలా ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. గ్రీన్ టీ ఫేస్ ప్యాకతో చర్మానికి సహజమైన కాంతిని అందిస్తాయి. ముల్తానీ మట్టి, పసుపు, బియ్యప్పిండి, అరటిపండుతో గ్రీన్ టీని ఉపయోగించడం వల్ల డెడ్ స్కిన్ తొలగిపోతుంది. మొటిమలను తగ్గించడంలో, చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ఉపయోగపడుతుంది. ముల్తానీ మట్టి, గ్రీన్ టీ కలిపి ముఖానికి అప్లై చేసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ముల్తానీ మట్టిలో హైడ్రేటింగ్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉండేలా చేసుకోవాలి. అలాగే డెడ్ స్కిన్, ఎక్సెస్ ఆయిల్‌ను తొలగిస్తాయి. బియ్యం పిండిలో గ్రీన్ టీ కలుపుకొని ఫేస్‌కు అప్లై చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఇందుకోసం 2 టీస్పూన్ల బియ్యం పిండిలో 1 టీస్పూన్ నిమ్మరసం, గ్రీన్ టీ కలపాలి. ఇప్పుడు ఈ ఫేస్ ప్యాక్‌ని ముఖానికి అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేసుకోండి. ఇలా చేయడం వల్ల డెడ్ స్కిన్ తొలగిపోయి ముఖం నిగారిస్తుంది. గ్రీన్ టీలో పసుపు కలుపుకుని తీసుకోవడం వల్ల ముఖంపై మురికి తొలగిపోతుంది. ఇలా తయారు చేసుకున్న ప్యాక్‌తో ముఖానికి అప్లై చేసుకోవాలి. వారానికి రెండు సార్లు పసుపు, గ్రీన్ టీ ఫేస్ ప్యాక్ ముఖానికి అప్లై చేసుకుంటే చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. అరటిపండులో గ్రీన్ టీ కలిపి తీసుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. ముఖ్యంగా చలికాలం చర్మం పొడిబారకుండా ఉండేందుకు అరటిపండులో గ్రీన్ టీ కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇది చర్మాన్ని తేమగా మారుస్తుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా చర్మాన్ని మెరుగుపరుస్తాయి.



# వేప ఆకును చులకనగా చూడొద్దు..!

వేప చెట్టులోని ప్రతి భాగం మనకు ఎంతో ఉపయోగ పడుతుంది. వేపలో ఉండే ఔషధ గుణాలు అన్నీ ఇన్నీ కావు. వేప ఆకుల్లో ఇమ్యునిటీ పెంచే గుణాలు ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వేప చెట్టు ఉన్న పరిసరల్లోని గాలి ద్వారా మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుంది. వేప కాయలు, ఆకులు, పువ్వు, బెరడుతో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధుల్ని నయం చేసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేపాకులు నమిలి తినడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు వృద్ధి చెందుతుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది.

శరీరంలో క్యాలరీలు కూడా కరుగుతాయి. ఇలా బరువు తగ్గొచ్చు అంటున్నారు నిపుణులు. ఇలా వేపాకులను నమిలి తినడం వల్ల శరీరంలో ఇమ్యూనిటీ వ్యవస్థ బల పడుతుంది. సీజనల్ వ్యాధులు ఎటాక్ రక్షిస్తుంది. వేప ఆకులతో తయారు చేసిన కషాయం దగ్గు, గొంతునొప్పి నివారిణిగా పనిచేస్తుంది. జలుబు వలనే దగ్గు వస్తుంది. కప్పు వేపాకులను నీటిలో మరిగించుకుని ఆ నీటిలో కొద్దిగా పసుపు, ఉప్పు, జీలకర్ర, ధనియాల పొడి, శొంఠి వేసి బాగా మరిగించుకోవాలి. ఆ తరువాత ఆ నీటిని వడగట్టి అందులో కొద్దిగా తేనె లేదా చక్కెర కలిపి ప్రతిరోజూ మూడుపూటలా సేవిస్తే జలుబు వెంటనే తగ్గుతుంది. ఇక తలనొప్పి వచ్చిందంటే చాలు.. తల భారంగా ఉంటుంది. ఏ పని చేయాలన్న విసుగుగా ఉంటుంది. చాలామందికి కళ్లు తిరుగుతాయి. అలాంటప్పుడు కొన్ని వేపాకులను మెత్తగా నూరుకుని ఆ మిశ్రమాన్ని నుదిటిపై రాసుకోవాలి. గంట పాటు అలానే ఉంచుకుని ఆ తరువాత శుభ్రం చేసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. అలాకాకుంటే వేపాకులతో కషాయం తయారుచేసి తీసుకోవచ్చు. ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నప్పుడు వేప ఆకుతో వాటిని తరిమికొట్టొచ్చు. ఇందుకోసం కొన్ని వేపాకులను నీళ్లల్లో మరిగించి ఆ నీటిని ఇంట్లో చల్లుకోవాలి. ఇలా చేస్తే దోమలు రావు. అలానే దోమలు కుట్టినప్పుడు చర్మం కందినట్లుగా మారుతుంది.అలాంటప్పుడు వేపాకులను నీటిలో మరిగించి ఆ నీటిలో కొద్దిగా పసుపు కలిపి స్నానం చేస్తే మంచి ఉపశమనం లభిస్తుంది. వేప ఆకుల్ని రాత్రి పూట నీళ్లలో వేసి, ఉదయం ఆ నీళ్లను తాగితే జీర్ణక్రియ సరిగ్గా జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వేప ఆకుల్ని ఎండలో ఆరబెట్టుకుని వాటి పొడిని, తేనెతో కలిపి ముఖానికి ఫేస్‌ప్యాక్‌లాగా అప్లై చేసుకుంటే ముఖచర్మం కాంతివంతంగా మారుతుంది. దీని వల్ల ముఖంమీద ఉన్న మొటిమలు, మచ్చలు మాయమౌతాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332